




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 25-8-2025 పేజీలు : 18







# విశాఖలో సేనతో.. సేనాని..


- మూడు రోజులపాటు పార్టీ కార్యకలాపాలలో బిజీ కానున్న పవన్
- నాయకులు, కార్యకర్తల మనోభావాలను తెలుసుకోనున్న పవన్ కళ్యాణ్
- మంత్రి, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడి

**విశాఖపట్నం, ఆగస్టు 24, రీజనల్ బ్యూరో:** జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈనెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు విశాఖలో నిర్వహించే పార్టీ కార్యకలాపాలలో పాల్గొంటున్నట్టు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పిఏసి చీఫ్ నాదెండ్ల మనోహర్ తెలియజేశారు. స్థానిక మున్సిపల్ స్టేడియంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ28వ తేదీన ఉదయం 9 గంటల నుంచి జనసేన పార్టీ రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఉంటుందని, ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం రెండు గంటలకు జనసేన రాష్ట్ర పార్టీ కార్యవర్గం నుంచి 350 మంది ఆహ్వానితులతో పవన్



(తరువాయి 2వ పేజీలో)

## బంగాళాఖాతంలో అల్పపీడనం



**విశాఖపట్నం, ఆగస్టు 24, రీజనల్ బ్యూరో**

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. బంగాళాఖాతంలో ఒడిశా-పశ్చిమబెంగాల్ తీరాల్లో ఆగస్టు 25న అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రభావంతో ఉత్తర కోస్తాలో ఆగస్టు 26,27 తేదీల్లో ఉత్తర కోస్తాలో వర్షాలు కురుస్తాయిన పేర్కొంది. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం,విశాఖపట్నం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## ములగాడలో రౌడీ షీటర్ అరాచకం..!

- అర్థరాత్రి అలజడి
- బిచ్చగాన్ని హత్య చేసిన నిందితులు
- గంజాయి మత్తు లో రౌడీ షీటర్ దాష్టికం
- నిందితులపై గతంలో గంజాయి కేసులు
- రౌడీ లపై మరోసారి నిఘా ఫెల్యూర్
- పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు..!
- పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు..!
- విశాఖలో క్రైం రేటు జోరు..!



2వ పేజీలో



## బీచ్‌లో కొట్టుకుపోతున్న వారిని కాపాడిన లైఫ్ గార్డులు

**విశాఖపట్నం, ఆగస్టు 24 రీజనల్ బ్యూరో:** విశాఖ బీచ్ లో స్నానాలు చేయడానికి దిగి కెరటాల తాకిడికి కొట్టుకుపోతున్న ముగ్గురిని లైఫ్‌గార్డులు కాపాడారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఆర్కే బీచ్ లో ఈ ఘటన జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు పూర్ణ మార్కెట్ కళ్ళుపాక కళ్ళు పాకలకు చెందిన

(తరువాయి 2వ పేజీలో)

## రాష్ట్రంలోనే తొలి నేచర్ క్యూర్ వైద్య కళాశాల విశాఖలో ఏర్పాటు

- వచ్చే ఏడాది నుంచి ప్రవేశాలు
- కాకినాడ, విశాఖలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు సిద్ధం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి



**విశాఖపట్నం, ఆగస్టు 24, రీజనల్ బ్యూరో**

గత పాలనలో ఘోరంగా తయారైన ఆయుష్ వైద్య సేవలను మెరుగుపరచడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టింది. ఆయుర్వేద, హోమియో, యూనాని, ప్రకృతి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగా ఆసుపత్రులను కొత్తగా ఏర్పాటుచేసేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో విశాఖలో తొలి నేచర్ క్యూర్ వైద్య కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు ప్రారంభం కానున్నాయని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తెలియజేశారు. విశాఖ, కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు సిద్ధమవుతున్నాయి. అలాగే... విశాఖ నగరంలోనే ప్రభుత్వ ఆయుర్వేద మందుల తయారీ, నాణ్యత పరీక్షల ప్రయోగ శాల కూడా రాబోతుందని చెప్పారు.

రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం.. 2016-17లో నేచర్ క్యూర్ ఆసుపత్రి (ప్రకృతి వైద్య కళాశాల), రెండు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. అప్పటి ప్రభుత్వం చేసిన కృషిని ఆ తరువాత అధికారంలోనికి వచ్చిన గత ప్రభుత్వం కొనసాగించకుండా

(తరువాయి 2వ పేజీలో)

# విశాఖలో 'సేనతో ...సేనాని'



(మొదటి పేజీ తరువాయి)

కళ్యాణ్ వివిధ అంశాలపై చర్చిస్తారని, అదే రోజు ఉత్తరాంధ్ర సంస్కృతిని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని మనోహర్ తెలిపారు. 29వ తేదీ ఉదయం 10 గంటల నుంచి రెండు గంటల వరకు 25 పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి సుమారు 15 మంది ఆహ్వానితులను పిలిచి పవన్ కళ్యాణ్ వారితో వారు రాజకీయ అంశాలపై చర్చిస్తారని చెప్పారు. అలాగే పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీని నమ్ముకున్న ఉన్న జనసైనికులు, వీర మహిళలు, వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వానికి ఎదురొడ్డి పోరాడిన కార్యకర్తలను, నాయకులను పిలిచి మాట్లాడుతారని మంత్రి మనోహర్ వివరించారు రాష్ట్రంలో రైతు సమస్యలు, ప్రజలకు ప్రభుత్వం నుంచి అందుతున్న సేవా కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో రాష్ట్రంలోని గవర్నెన్స్ పై పవన్ కళ్యాణ్ క్యాడర్ తో చర్చిస్తారని చెప్పారు.గడిచిన సంవత్సరం నరకాలంలో మహిళల భద్రత, రైతులకు భరోసా, పర్యాటక రంగా అభివృద్ధి పై చర్చించడంతోపాటు వైసీపీ చేస్తున్న దిగజారుడు రాజకీయాలపై కూడా పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా మాట్లాడుతారని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లేందుకు కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేస్తారని, అలాగే పలువురు కార్యకర్తలు నాయకుల మనోభావాలను కూడా తెలుసుకుంటామని ఆయన వివరించారు. ఈ మూడు రోజులపాటు పవన్ కళ్యాణ్ పూర్తిగా పార్టీ కార్యకర్తలకు పరిమితమై ఉంటారని చెప్పారు. 30వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు మున్సిపల్ స్టేడియంలో జరిగే బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తారని మనోహర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సేనతో ...సేనాని అని నామకరణం చేశామని చెప్పారు. దీనికి సంబంధించిన పోస్టర్ను పార్టీ నాయకుల తో కలిసి నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో జనసేన శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్, సుందరపు విజయ్ కుమార్, లోకం మాధవి, డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, ఏపీ ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ శివశంకర్,డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రాజు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే తొలి నేచర్ క్యూర్ వైద్య కళాశాల విశాఖలో ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని సత్య కుమార్ ఆరోపించారు. ఆ తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన అనంతరం కాకినాడ ఆసుపత్రికి రూ.7.17 కోట్లు, విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రికి రూ.4.18 కోట్లు, నేచర్ క్యూర్ వైద్య కళాశాలకు రూ.4.08 కోట్లు మంజూరు చేసామని మంత్రి సత్య కుమార్ వెల్లడించారు. నేచర్ క్యూర్ వైద్య కళా శాలలో 2026-27 నుంచి ప్రవేశాలు విశాఖలోని విమ్స్ ప్రాంగణంలో రూ.16.40 కోట్లతో చేపట్టిన నేచర్ క్యూర్ వైద్య కళాశాలలో 2026 -27 విద్యా సంవత్సరం నుంచి బ్యాచులర్ ఆఫ్ నేచురోపతి అండ్ యోగా సైన్సెస్ (బీఎన్వైఎస్) కోర్సులో తరగతులు ప్రారంభంకానున్నాయి. బీఎన్ వైఎస్ కోర్సులో 50 సీట్ల భర్తీకి కేంద్రం ఆమోదం తెలుపనుంది. ఈ కళాశాల పక్కనే.. రూ.14.85 కోట్ల వ్యయంతో 50 పడకలతో చేపట్టిన ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి నిర్మాణపనులు కూడా పూర్తయ్యేదశలో ఉన్నాయని మంత్రి వివరించారు.

**విశాఖలోనే ఆయుర్వేద మందుల తయారీ,క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్**

విశాఖలోని శొంఠ్యాం ప్రాంతంలో సుమారు రూ.6 కోట్లతో ఆయుర్వేద ఫార్మసీ, డ్రగ్ టెస్టింగ్ లేబరోరేటరీల భవన నిర్మాణాలు పూర్తికావొచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుమారు రూ.5 కోట్లతో పరికరాలు, యంత్రాలు, ఇతర వాటి కొనుగోళ్ల ప్రక్రియ జరగనుందని ఆరోగ్య శాఖ మంత్రి పేర్కొన్నారు.

**కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి**

కాకినాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో 50 పడకలతో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. ఆయుర్వేద, హెూమియో, యూనాని వైద్య సేవలు ఇక్కడ ప్రారంభించేందుకు వీలుగా అవసరమైన వైద్య పరికరాలు, యంత్రాల కొనుగోళ్లు జరుగుతున్నాయి. మూడు నెలల్లోగా ఈ ఆసుపత్రి సేవలు ప్రజలకు అందుబాటులోనికి రానున్నాయని ఆయన వివరించారు.

# బీచ్‌లో కొట్టుకుపోతున్న వారిని కాపాడిన లైఫ్ గార్డులు

(మొదటి పేజీ తరువాయి)

రియాసత్(10), ఎర్రి కుమార్ (10), యు.శశి కుమార్ (13) ఆర్కే బీచ్కు వచ్చారు. ఈ ముగ్గురు కలిసి బీచ్ లో స్నానం చేయడానికి దిగారు. ఇంతలో పెద్ద ఎత్తున రావడంతో ఈ ముగ్గురు సముద్రం లోపలికి వెళ్లిపోతుండగా అక్కడ విదుల్లో ఉన్న జి.ఎం.నాయుడు, హెచ్ సి 494,మెరైన్ పోలీస్ , పోలరాజు పీసీ గణపతి హెచ్ జి త్రీ టౌన్ సిబ్బంది లైఫ్ గార్డులు కాపాడారు వాళ్ల ఆరోగ్యం నిలకడగా ఉన్నందున వారికి కౌన్సిలింగ్ చేసి వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

# ములగాడలో రౌడీ షీటర్ అరాచకం..!




**● అర్ధరాత్రి అలజడి ● బిచ్చగాన్ని హత్య చేసిన నిందితులు ● గంజాయి మత్తు లో రౌడీ షీటర్ దాష్టికం● నిందితులపై గతంలో గంజాయి కేసులు ● రౌడీ లపై మరోసారి నిఘా ఫెల్యూర్ ● పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు..! ● పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు..! ● విశాఖలో క్రైం రేటు జోరు..!**



మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో

నేరస్తుల రెచ్చిపోతున్నారు.తమ వికృతి చేష్టలతో అరాచకాలను సృష్టిస్తున్నారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు.హత్యలు చేయడానికి కూడా వెనుకడుగు వేయడం లేదు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేరస్తులు పోలీసులు అంటే భయం లేకుండా వ్యవహరిస్తున్నారు.పట్టపగలే దోపిడీలకి తెగబడుతున్నారు. కోట్లాటలు మొదలుపెడుతున్నారు. ఘర్షణలకు దిగుతున్నారు.బహిరంగంగా హత్యలు కూడా చేస్తున్నారు.పోలీసులు ఎంత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ కూడా నేరాలు అదుపులోకి తీసుకు రాలేకపోతున్నారు.

పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్న నేరస్తులు అంతకంతకు తెగించి దారుణాలకు తెగబడుతున్నారు.మొన్న దువ్వాడా లో బిచ్చగాన్ని హత్య మరవకముందే తాజాగా ములగాడ ప్రాంతంలో ఒక బిచ్చగాన్ని అందరూ చూస్తుండగా ఇష్టానుసారంగా దాడి చేసి అతనిని హత్య చేసినట్లు తెలుస్తోంది.ఈ ఉదంతం స్థానికంగా కలకలం రేపింది.నిందితులపై ఆల్రెడీ రౌడీషీట్ ఉంది.అలాగే గంజాయి కేసులో కూడా వీరు నిందితులుగా ఉన్నారు.ఈనెల 23న అర్ధరాత్రి గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలోని ములగాడ గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న పాన్ షాప్ సమీపంలో హత్య జరిగినట్లు సమాచారం. ఆ సమయంలో అక్కడ గాజువాక డిపో,యెదురివానిపాలెం ప్రాంతానికి చెందిన గనిరెడ్డి ధర్మరాజు (23), ములగడ డిపో ప్రాంతానికి చెందిన చిన్నల హేమంత్ కుమార్ (24), తరుణ్ అనే ముగ్గురు నిందితులు మద్యం,గంజాయి సేవిస్తున్నట్లు సమాచారం!



ఆ సమయంలో, మృతుడు (బిచ్చగాడు) సంఘటనా స్థలానికి చేరుకుని, నిందితుడిని దుర్భాషలాడి, తన బ్యాగ్‌లోని నిమ్మకాయలను వారిపై విసిరాడు. ప్రతీకారంగా, నిందితులు అతనిపై చేతులతో దాడి చేసి ప్రాణాంతక గాయాలను కలిగించారు. బిచ్చగాడు పరిస్థితి విషమంగా ఉండటంతో ఆ ముగ్గురు నిందితులు వెంటనే అక్కడి నుండి పరారయ్యారు. సమాచారం అందిన వెంటనే స్థానిక ఎస్ఐ రవికుమార్ , సిబ్బంది కలిసి నిందితులు గనిరెడ్డి ధర్మరాజు,చిన్నల హేమంత్ కుమార్‌లను గుర్తించి అరెస్టు చేశారు. మూడవ నిందితుడు తరుణ్ పరారీలో ఉన్నాడు.నిందితులు ధర్మరాజు, హేమంత్ ఇద్దరిపై గతంలో గాజువాక పోలీస్ స్టేషన్లో గంజాయి కేసు నమోదైంది. నిందితుడు గనిరెడ్డి ధర్మరాజు పై రౌడీషీట్ కూడా కొనసాగుతోంది.

**రెచ్చిపోతున్న రౌడీషీటర్లు..**

విశాఖ లో వరుస రౌడీ షీటర్ల అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.విశాఖ లో రౌడీ గ్యాంగ్లు,రౌడీ షీటర్లు పోలీసులకు సవాల్ విసిరుతునే ఉన్నారు.భూ కబ్జాలు,హత్యలకు సెటిల్మెంట్ లకు రింగ్ మాస్టర్లు గా మారుతున్నారు.విచ్చలవిడిగా రౌడీషీటర్లు.పగలు రాత్రి అనే తేడా లేకుండా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ ఆ మత్తులో నేరాలకు పాల్పడుతున్నారు.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు.కాలేజ్ అమ్మాయిలను టీజింగ్ చేస్తూ వారిని ఇబ్బంది పెడుతున్నారు. నిర్మానుష్య ప్రాంతాలలో ఒంటరిగా వెళ్లే వాళ్లను అలాగే జంటలను టార్గెట్ చేసి వారిని బెదిరించి భయపెట్టి వారి వద్ద విలువైన వస్తువులను అలాగే నగదును దోచుకుంటున్నారు.

పోలీసులు ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నప్పటికీ రౌడీషీటర్ల తీరులో మార్పు రావడం లేదు. ఇప్పటికైనా పోలీసు కమిషనర్ దృష్టి సారించి రౌడీషీటర్ల పై నిఘా పెట్టాలని, వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.గాజువాక పోలీసుల పనితీరు పై మరోసారి పరిశీలించాలని కోరుతున్నారు!




## రోడ్డుపై గాయపడిన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించిన అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ రాంకీ



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** రోడ్డుపై ప్రయాణిస్తూ బ్రిడ్జిదిమ్మను ఢీ కొట్టి అపస్మారక స్థితికి చేరుకున్న వ్యక్తిని సకాలంలో ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేసి అతని ప్రాణాలను కాపాడిన అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కిని పలువురు అభినందిస్తున్నారు. ఈ విషయమై స్థానికులు తెలిపిన వివరాలను మేరకు ఆదివారం మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో అనకాపల్లి శారదా నది బ్రిడ్జి పై పెందుర్తికి చెందిన ఆడారి అప్పారావు వారి సమీప బంధువు ఇంటికి కశింకోట వెళ్లి వస్తుండగా బ్రిడ్జి పై ఫుట్ పాత్ నీ డి కొట్టి కింద పడి అపస్మరక స్థితిలోకి వెళ్లి పోయాడానీ కింద పడిన సమయంలో తలకి గాయం అవ్వడంతో స్పృహ కోల్పోయిన అప్పారావును అటుగా వెళ్తున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ చూసి అక్కడ ఆగి వెంటనే స్పందించి అప్పటికే ఆయనను ఆసుపత్రి కి తరలించేందుకు తోటి ప్రయాణికులు ప్రయత్నం చేస్తున్న అంబులెన్సు రావడం ఆలస్యం కావడంతో ఆటో లో జనసేన కార్యకర్త బుద్ధ మనోహర్ ని ఇచ్చి అప్పారావు ను ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయనకు చికిత్స అందించారు దీంతో, ఆయన చికిత్స అనంతరం స్పృహ లోకి రావడంతో అందరు ఆనందపడ్డారు.

# ఫార్మాసిటీలో పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**: డి సి ఏ ఏ డి విజయ్**

**పరవాడ, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** ఫార్మాసిటీ లో చుట్టూ ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత అని డి సీఏ ఏడి విజయ్ కుమార్ అన్నారు. ప్రతి నెల నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా. ఈ ఆగష్టు నెల "వర్షా కాలం పరిశుభ్రత" నినాదంతో ఫార్మాసిటీ ముఖద్వారం రాజరాజేశ్వరి ఆలయం వద్ద జేఎన్పిసి మ్యానుఫ్యాక్చర్ అసోసియేషన్ , డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేటర్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడతామని కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఫార్మసిటీలో రోడ్డు ప్రాంతాలలో నీటి గుంటలు లేకుండా మట్టితో సరి చేయడం కాలవల శుభ్రత వంటి కార్యక్రమాలను ఫార్మా ఉద్యోగులు చేపట్టారు. మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధి సియాంక ఫార్మా డైరెక్టర్ జట్టి సుబ్బారావు ఆధ్వర్యంలో డీసీఏ అధికారులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొని స్వయంగా రోడ్డు పక్కన ఉన్న గుంటలలో మట్టితో



నింపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి దోమల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు. పరిశ్రమల ప్రాంతంలో శుభ్రతకు ప్రాధాన్యతనిస్తున్నామని అంటూ పరిసరాల పరిశుభ్రత కూడా బాధ్యతగా చేపట్టామని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు ఫార్మా ఉద్యోగులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రమేష్ చేతుల మీదుగా సచివాలయం ప్రారంభోత్సవం

**సబ్బవరం, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం మొగలి పురం గ్రామంలో ఏపీ కోఆపరేటివ్ ఆయిల్ సీడ్ ఫెడరేషన్ చైర్మన్, విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గండి బాబ్జి పిలుపుమేరకు తేదీ 25-8-2025న ఉదయం 10 గంటలకు మొగలి పురం గ్రామంలో సచివాలయం ప్రారంభోత్సవం జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ విచ్చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల. రమేష్ బాబు హాజరవుతున్నారు. కావున సబ్బవరం మండలం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు.

ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అనంతరం పెందుర్తిలో జరిగే స్త్రీ శక్తి ప్రోగ్రాం ఉదయం 11 గంటలకు పెందుర్తి ఎంపీడీవో ఆఫీస్ వద్ద నుండి భారీ ర్యాలీగా విచ్చేసి తాండ్రపాపారాయుడు కళ్యాణ మండపంలో భారీ సమావేశం జరుగును. సమావేశం అనంతరం పెందుర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు డైరెక్టర్లు సన్మానించడం జరుగుతుంది. కావున సబ్బవరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొంటున్నారు.

### నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న

# హోం మంత్రి అనిత



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత ఈరోజు అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమెతో పాటు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఏపీ స్టేట్ మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్, అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు కూడా పాల్గొన్నారు. మంత్రి అనిత అమ్మవారి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ మర్యాదలతో మంత్రికి స్థానిక నేతలు, దేవస్థానం అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనములు చేసి, అమ్మవారి తీర్థం, ప్రసాదాలను అందజేశారు.

# న్యూ ఢిల్లీలో ఆల్ ఇండియా స్పీకర్ల సమావేశంలో పాల్గొన్న అయ్యన్న



**నర్సీపట్నం, ఆగస్టు 24, మేజర్ న్యూస్:** రాజధాని ఢిల్లీలో జరగనున్న ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్లో పాల్గొనడానికి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం ఢిల్లీకి చేరుకున్నారు. ఈ నెల 24, 25 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న ఈ సమావేశానికి దేశంలోని వివిధ రాష్ట్రాల శాసనసభ స్పీకర్లు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వ్యవస్థల గురించి కొన్ని విషయాలు చర్చిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారిని ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ సెక్రటరీ నీరజ్ అగర్వాల్ సాదరంగా ఆహ్వానించి, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేస్తూ ఢిల్లీ అసెంబ్లీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభల పాత్ర, శాసనసభ్యుల బాధ్యతలు, పార్లమెంటరీ ప్రమాణాల బలోపేతం వంటి పలు అంశాలపై ఈ కాన్ఫరెన్స్‌లో చర్చలు జరగనున్నాయి. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని, శాసన వ్యవస్థకు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి స్పీకర్ అయ్యన్న రఘురామకృష్ణరాజు పాల్గొన్నారు.

# దర్జాగా కొనసాగుతున్న గ్రావెల్ వ్యాపారం

**● కూటమి నేతల ఆశీస్సులతోనే అంటి అంటున్నట్లుగా అధికారులు**

**అచ్చుతాపురం, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం గ్రామంలోని కొండలు అక్రమ తవ్వకాలతో తీవ్రంగా నాశనం అవుతున్నాయి. పగటిపూటే లారీలు వరుసగా తిరుగుతూ గ్రావెల్‌ను తరలించడమే కాకుండా, దర్జాగా బహిరంగ విక్రయాలు కొనసాగుతున్నాయి. గ్రామస్తుల ఆరోపణల ప్రకారం, కూటమి నాయకులు ఈ వ్యాపారం విస్తరిస్తోంది. ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల నష్టం జరుగుతుండగా, పర్యావరణానికి తీవ్రమైన చెక్ పడుతోంది. అయినా అధికారులు కళ్ళుమూసుకొని ఉండటంపై ప్రజల్లో ఆగ్రహం చెలరేగుతోంది. "కొండలు నాశనం అవుతున్నాయి మన ఊరు దుమ్ము కక్కుతోంది అయినా ఎవరూ



పట్టించుకోవడం లేదు. ఇంత పెద్ద స్థాయిలో రవాణా జరగడం వెనక ఎవరి ఆశీర్వాదం ఉందో బహిర్గతం చేయాలి" అని స్థానికులు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు. ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు లేకపోవడంతో, అక్రమ రవాణా రోజురోజుకీ మరింత ఉధృతం అవుతోంది. "ప్రజల కళ్లముందే జరుగుతున్న ఈ దోపిడీకి ఎప్పుడు చెక్ పడుతుంది?" అనే ప్రశ్న ఇప్పుడు గ్రామంలో మార్మోగుతోంది. అదే గ్రామస్తుడు ఆవేదన వ్యక్తం చేస్తూ – "పగలు గ్రామ అభివృద్ధి పేరుతో మాటలు చెబుతున్నారు. రాత్రివేళ కంపెనీలకు ఒక్కో లారీ లోడ్‌ను ?10,000 చొప్పున అమ్ముకాలు చేస్తున్నారు. ఇది గ్రామాన్ని నాశనం చేస్తోంది" అని ఆరోపించారు. పంచాయతీలో ఉన్న ఆస్తులను పంచాయతీ అభివృద్ధికి వాడాలి తప్ప కంపెనీలు అభివృద్ధికి రోడ్లు వేసి పంచాయతీ సంపదను నాశనం చేయకూడదని కూటమి నాయకులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అచ్యుతాపురం నికి కోస్తా దూరంలో ఉన్న మదుతురు గ్రామంలో బోడికొండను బోడి చేస్తున్న యంత్రాంగం అటువైపు కన్నెత్తైనా చూడడమే చూడలేదు గ్రామంలో మాత్రం ఎటువంటి అభివృద్ధి లేకపోయినా కంపెనీలకు మాత్రం రోడ్డును ముస్తాబు చేస్తున్న కూటమి నాయకులు ఇకనైనా అధికారులు స్పందించి. గ్రావెల్ మాఫియా పై చర్యలు తీసుకుంటారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# స్మశానం లేక ఇబ్బందులు

## దళితులు ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోని అధికారులు



**లక్కవరపు కోట ఆగష్టు24, మేజర్ న్యూస్ :** లక్కవరపకోట మండలం కల్లేపల్లి గ్రామానికి చెందిన దళితులు తమ వారు మరణిస్తే పాతి పెట్టేందుకు స్మశానం లేక ఇబ్బంది పడుతున్నారు ఇదే పరిస్థితి అనేక గ్రామాలలో వుంది ఓ దళిత మహిళ గాడి లక్ష్మి వయసు 53 అనారోగ్య కారణంగా ఆరోగ్యం క్షీణించి తనువు చాలించింది ఆమె మృతదేహాన్ని ఆదివారం దహన సంస్కారాలు చేయడానికి గ్రామాని కూత వేటు దూరంలో ఉన్న అమ్మ చెరువులో ఖననం చేయవలసిన దుస్థితి ఏర్పడింది. దేశానికి స్వతంత్రం వచ్చి 79 ఏళ్లు కావొస్తుంది ఇప్పటికీ పర్మినెంట్ స్మశానం లేక పంట పొలాల్లో నుంచి స్మశాన వాటికకు అష్ట కష్టాలు పడిపొలం గట్లు పైనుంచి స్మశాన వాటికకు తీసుకు వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడింది. ఈ శవ యాత్రలో పాల్గొన్న సిపిఎం నాయకులు గాడి అప్పారావు ఈ పరిస్థితిపై స్పందిస్తూ గతంలో ఈ స్మశాన వాటిక కోసం పలుదపాలు గ్రామంకి చెందిన దళితులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు చేయడం ధర్నా కూడా చేయడంజరిగిందని ఆ సందర్భంలో టెండర్ కూడా వేస్తామని స్మశాన వాటికకు దారి కలిపిస్తామని అధికారులు చెప్పి ఆరు సంవత్సరాలు కావస్తున్న నాటి నుండి నేటి వరకుటెండర్ పిలవలేదు అని దళితు లంటేఈ పాలక ప్రభుత్వాలకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు ఎంత నిర్లక్ష్యమో అనడానికి ఇలాంటి సంఘటనలు నిదర్శనం అన్నారు. దేశం వెలిగిపోతుంది అని చెప్తున్నా మోడీ గారికి విజన్ 29 అంటున్నా కూటమి ప్రభుత్వానికి సిపిఎం పార్టీగా సూటిగా ప్రశ్నిస్తున్నాం. దళితులు తమ జీవన మనుగడ అభివృద్ధి కోసం వ్యవ సాయ భూమి ప్రతి కుటుంబానికి 5 ఎకరాలు ఇవ్వండి అని అడగట్లేదు కనీసం చనిపోయిన తర్వాత అయినా ఆ దళితులకు ఆరు అడుగులు జాగా కప్పి పెట్టటానికి ఇవ్వండి మహాప్రభువు అంటే ఇవ్వటానికి మాత్రం పాలక ప్రభుత్వాలు మీనా మీసాలు లెక్కపెడుతున్నాయి ప్రభుత్వం దగ్గర భూమి లేదా కనీసం చెరువు గర్భంలో కూడా చనిపోయిన దళిత మృతదేహాలను పూడ్చడానికి స్థలం లేక చెరువులోనే దహన సంస్కారాలు చేసుకునే దుస్థితి ఏర్పడింది ఇది కూడా వర్షా కాలం వస్తే ఆ మృత దేహాలను ఎక్కడ పాతి పెట్టాలో కూడా తెలియని పరిస్థితి. కనీసం దారి లేదు పొలం గట్లపై తోటల మధ్యలో నుంచి అష్ట కష్టాలు పడి ఇబ్బందులు పడుతూ ఎక్కడ మృతదేహం కిందపడిపోతాదేమో అని భయ పడుతూ తీసుకు వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడింది. అయ్యా పాలకులారా ఇప్పటికైనా ప్రతి గ్రామాల్లో దళితులకు స్మశాన వాటిక ఇవ్వాలని రాజ్యాంగంలో పొందిపరిచి ఉన్నప్పటికీ పాలకులు చిత్తశుద్ధితో పనిచేయట్లేదు పారిశ్రామిక వేత్తలకు వందలు వేళ్ళఎకరాలు 99 పైసలకే ఎకరా అప్పనంగా దోచిపెడుతున్న పాలక ప్రభుత్వాలు మనిషి చనిపోయిన తర్వాత స్మశాన వాటికకు తీసుకెళ్లడానికి పర్మనెంట్ స్మశాన వాటిక ఎందుకు చూపు లేకపోతున్నాయి అని ప్రశ్నించారు. వేలాది ఎకరాలు వందలాది ఎకరాలు పారిశ్రామికవేత్తలకు పెట్టుబడుదారులకు ధారాదత్తం చేస్తున్న పాలక ప్రభుత్వాలు దళితుల విషయంలో ఎందుకు ఇంత నిర్లక్ష్యం చిన్నచూపు రాజ్యాంగంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పొందుపరిచినట్టుగా ప్రతి దళిత వాడకు గిరిజన వాడలకు పర్మనెంట్ స్మశానం చూపించే బాధ్యత ప్రభుత్వానిదే అందుకని ఇప్పటికైనా పర్మినెంట్ స్మశానాన్ని చూపించాలని ఆ స్మశానానికి రహదారి సౌకర్యం కల్పించాలని షెడ్డుఒకటి నిర్మించాలని స్మశానం చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో దళితులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గాడి అప్పారావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో కల్లేపల్లి గ్రామానికి చెందిన దళితులు గాడి శ్రీను గాడి వెంకట రావు బొమ్మ సన్నీ బాబు గాడి ఈశ్వరరావు, గొల్ల నారాయణ గాడి చిన్నప్పరావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మట్టి వినాయక బొమ్మలను పూజించండి : ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, ఆగష్టు 24, మేజర్ న్యూస్ :** రానున్న వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక బొమ్మలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు బేబీ నాయన ఆధ్వర్యంలో గ్రీన్ బెల్ట్ అధ్యక్షులు ఎస్.వి.రమణ మూర్తి ఆధ్వర్యంలో ఆదివారం మట్టి వినాయక బొమ్మలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టర్ అఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వలన నిమజ్జనం చేసేటప్పుడు చెరువులు కాలుష్యం అయిపోతున్నాయని కావున గణేష్ మట్టి బొమ్మలను పూజిస్తే వాటిని నిమజ్జనం చేసేటప్పుడు ఎటువంటి కాలుష్యం జరగదు అని నొక్కి వక్కణించారు. ఈ కార్యక్రమం లో చైర్ పర్సన్ రాంబారికి శరత్, సుంకరి సాయి రమేష్, అభ్యుదయ పాఠశాల ప్రిన్సిపాల్ శారద,శ్రీధర్, కృష్ణమూర్తి, సత్య రాజు, కుడుములుమ శివ, వెంకటనాయుడు, సత్యం నాయుడు, బాల భాస్కరరావు, లక్ష్మణరావు, వెంకటరమణ, చప్ప అప్పలనాయుడు, సింహాచలం, గౌరనాయుడు, విజయమోహన్ ఉపాధ్యాయులు ఇతర పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### మెరకముడిదాం ఎపిఓ పోస్టు

# వెరీ హాట్ గురూ..!

## లక్షలు ఖర్చు పెట్టి రెగ్యులర్ పోస్టుకు పైరవీలు.!

## ఇంచార్జిగా ప్రయత్నం సక్సెస్.. రెగ్యులర్ కోసం పైరవీలు.!

## రెగ్యులర్ చేస్తే ముగ్గురు ఎఫ్.ఏలను తొలిగించేందుకు ఒప్పందం.?




**మెరకముడిదాం ఆగస్టు 24 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం ఏపీఓ ఉద్యోగానికి భలే గిరాకీ ఉంది. ఇక్కడ ఏపీఓగా ఉద్యోగం అంటేనే కాసుల పంట. వెరీ వేరీ కాస్ట్లీ. ఎడారిలో ఇసుక దొరకదంటే ఎంత అబద్ధమో ! మెరకముడిదాం ఉపాధి హామీ పథకం లో " కాసుల కలక్షన్లు" ఉండవని చెప్పడం కూడా అంతే అబద్ధం అని చెప్ప వచ్చు. ఇప్పటికే ఇక్కడ పనిచేస్తున్న ఇంచార్జి ఎపిఓ రెగ్యులర్ ఏపీఓ పోస్టుకు పైరవీలు మొదలు పెట్టినట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. పైరవీలు మీద పైరవీలు చేసుకొని సుదూరప్రాంతాల నుండి ఇక్కడ ఉపాధి హామీలో ఉద్యోగం చేయడానికి వెంపర్లాడుతుంటారు. తృణమో! పణమో! ఖర్చు అయినా సరే సమర్పించుకుని, పోయింది ఇక్కడ సంపాదించుకుందామని ఉపాధి హామీ ఉద్యోగులు ఈ మండలానికి రావడానికి తాపత్రయ పడుతుంటారు. ఈ మండలం మారుమూల ప్రాంతమైనందున ఇక్కడకు రావడానికి ఎవరూ ఇష్టపడరు. కానీ ఈ మండల ఉపాధి కార్యాలయం లో పనిచేయడానికి ఇష్టపడుతున్నారంటే ఈ మండలం లో గల ఉపాధి కార్యాలయం "ఎంత రిచ్చో" ఇట్టే అర్థమయిపోతుంది. ఈ కోణం లోనే కొందరు ఉద్యోగులు బదలీ పై ఇటీవల ఇక్కడకు వచ్చారు. అందులో ఒకరు ఇంచార్జి ఏపీఓ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆ ఉద్యోగికి ఇంచార్జి గా విధులు నిర్వహించడం ససేమిరా! ఇష్టం లేదు. రెగ్యులర్ పోస్టుకు పైరవీలు చేస్తూ, టెక్నికల్ అసిస్టెంట్ ల మాటలు విని ఉపాధి హామీ కార్యాలయాన్ని గ్రూపులుగా తయారుచేసి కలుషితం చేసేసారని విమర్శలు వస్తున్నాయి. మంద ఎక్కువైతే మజ్జిగ పలుచని అవుతుందన్న కాన్సెప్ట్‌తో! ఇక్కడ దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఇంజనీరింగ్ కన్సల్టెన్సీని పొమ్మనలేక పొగ పెట్టి బయటికి పంపించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు ఆఫీసు వర్గాలు నుంచే వినిపిస్తుంది.

ఈ కార్యాలయంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లు తాము చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఇన్చార్జి ఎపిఓ, ఈసీ ల మధ్య వైరం సృష్టించినట్లు ఆఫీసు వర్గాలనుంచే వినిపిస్తోంది. దీంతో ఉపాధి కార్యాలయము పరువు బజారున పడిందని విమర్శలు వస్తున్నాయి. ఇదంతా ఉపాధి హామీ ప్రోగ్రామింగ్ అధికారి గా ఉన్న ఎంపీడీఓ దృష్టికి వెళ్ళినా, ఎవరెలా పోతే నాకేమన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు గుప్పు మంటున్నాయి. ఇదిలా ఉండగా ఇంచార్జ్ ఏపీఓ రెగ్యులర్ అయ్యేందుకు అధికార పార్టీ నాయకులను ప్రసన్నం చేసుకునిసక్సెస్ అయినట్లు సమాచారం. " మేజర్ న్యూస్ కు" అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తమకు నచ్చని ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించేందుకు సదరు ఉద్యోగి నుంచి ఇంచార్జిగా జాయిన్ అయినప్పుడే నాయకులు ఒప్పందం తీసుకున్నట్లు, అందుకు ఆయన అధికార పార్టీ నాయకులకు హామీ ఇచ్చినట్లు బోగట్టా.

ఈ ఒప్పందంలో భాగంగానే ఆయన వచ్చి రాగానే ఒక ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్ అయ్యారని ఆరోపణలు ఉన్నాయి. ఆ ఫీల్డ్ అసిస్టెంట్ ఎలా సస్పెండ్ అయినా ఈయన మీద ఆ అపవాదు పడింది. కారణాలు ఏమైనా కావచ్చు గానీ ఇప్పటికే ఒక ఫీల్డ్ అసిస్టెంట్ ను సస్పెండ్ అవ్వడం వాస్తవం. రెండో ఫీల్డ్ అసిస్టెంట్ విచారణ నాలుగు మార్లు జరిపి రెగ్యులర్ ఏపీఓ వచ్చే వరకూ నిర్ణయం వాయిదా వేసినట్లు, సజీవ సాక్షాధారాలు ఉన్నాయి. మూడో ఫీల్డ్ అసిస్టెంట్ పై ఇంచార్జి ఏపీఓ ఇది వరకే విచారణ జరిపి, నోటీసులు జారీ చేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఈ హామీల మేరకు సదరు ఉద్యోగికి మెరకముడిదాం ఏపీఓగా రెగ్యులర్ చేసేందుకు అధికార పార్టీ నాయకుల నుంచి లైన్ క్లియర్ అయినట్లు సమాచారం. ఎప్పుడైతే స్థానిక అధికార పార్టీ నాయకుల నుంచి హామీ వచ్చిందో! వెను వెంటనే సదరు ఇన్చార్జి ఏపీఓ జిల్లా అధికారులను ఆశ్రయించి రెగ్యులర్ ఏపీఓగా వచ్చేందుకు లైన్ క్లియర్ చేసుకున్నట్లు తెలుస్తోంది. అనుకున్నవి అనుకున్నట్లు జరిగిపోతే ఏపీఓగా" బాస్ ఈజ్ ఈజ్ కమింగ్ వెరీ సూన్."అని గుస గుసలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలతో ఇక్కడ పనిచేస్తున్న ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ అల్లేన. నరేంద్ర కుమార్‌కు అతి త్వరలో బదిలీ తప్పదనే తెలుస్తోంది. బాధితులు నుంచి పూర్తి ఆధారాలను సేకరించిన పిమ్మటనే యధార్థ సంఘటనల ఆధారంగా ఈ వార్తను పాఠకులకు అందించడమైనది.

## విజిలెన్స్ ఎరువుల దుకాణాల తనిఖీలు



**పూసపాటిరేగ, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** మండలంలోని విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాల తనిఖీలను ఆదివారం నిర్వహించారు. మండల కేంద్రమైన పూసపాటిరేగులోని మన గ్రోమోర్ ఎరువుల కేంద్రంలో విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ కామేశ్వరరావు మండల వ్యవసాయ అధికారిని నీలిమ తో కలిసి తనిఖీ చేయగా స్టాక్ రిజిస్టర్ కు ఎరువులకు ఎటువంటి వ్యత్యాసం లేదని గుర్తించారు. అదే విధంగా పేరాపురంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేయగా ఎరువులతో పాటు రిజిస్టర్లు కూడా సంతృప్తిగా ఉన్నట్లు వ్యవసాయ అధికారి నీలిమా తెలిపారు. ఎరువుల దుకాణాల్లో ఎవరైనా అధిక ధరలకు అమ్మకాలను నిర్వహించిన, రేట్ల వివరాలతో పాటు రసీదులను ఇవ్వకున్నా అటువంటి ఎరువుల దుకాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

# వివాదాల నడుమ కంబిరిగా స్మశాన వాటిక భూములు

- చేతులు మారడంతో మౌనం వహించిన యంత్రాంగం
- స్మశాన వాటిక స్థలంలో భవన నిర్మాణాలు
- తాత్కాలికంగా పనులు నిలుపుదల చేసిన రెవిన్యూ సిబ్బంది





**పలాస, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** పలాస మండలం కంబిరిగాం స్మశాన వాటిక భూములు వివాదరహితంగా మారాయి.స్మశాన వాటిక స్థలంలో భవన నిర్మాణాలు చేపట్టడంతో స్థానిక రెవెన్యూ సిబ్బంది తాత్కాలికంగా పనులను నిలుపుదల చేశారు.కంబిరిగాం భూస్వాములకు చెందిన స్మశానాలను పూర్తిగా తొలగించి ఆ ప్రాంతంలో భారీ నిర్మాణాలకు పలాసకు చెందిన ఓ వ్యాపారి కంకణం కట్టుకోవడం తో ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ భూములు స్మశానాలకు చెందినవి అంటూ సాక్ష్యాత్తు గ్రామస్తులు జూన్ 23వ తేదీన కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేసినా పనులు మాత్రం నిలుపుదల కాకపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సర్వేనెంబరు 33/1లో 23 సెంట్ల స్థలాన్ని కంబిరిగాం గ్రామంలో భూస్వాములుగా ఉన్న కంబిరిగాం చౌదరి కుటుంబం తమ కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం స్మశానంకోసం కేటాయించారు. అక్కడే వారి తాత,తండ్రుల సమాధులు కూడా కట్టుకొని ఆ ప్రాంతంను దేవాలయంగా కొలుచుకుంటున్నారు.అదే సర్వేనెంబరులో 12.73 ఎకరాల స్థలం వారికి ఉండేది. స్మశానంనకు కేటాయించిన భూమి అందులో మినహాయించగా 12.50 ఎకరాలు ప్రస్తుతం ఉంది. దీన్ని ఇద్దరు పలాసకు చెందిన వ్యాపారులకు విక్రయించారు.ఈ క్రమంలో అందులో ఓ వ్యాపారి స్మశానంలో ఉన్న సమాధులను జూన్ 23వ తేదీ కూల్చివేస్తుండడంతో గ్రామ సర్పంచ్ బి. ధనుంజయ్,శివకుమార్ తో పాటు గ్రామస్తులు అడ్డుకున్నారు.అనంతరం కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీంతో ఆ పనులు అక్కడితో నిలిచి పోయాయి.దీనిపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో చౌదిరి కుటుంబీకులు ఆ భూమిలో తమకు చెందిన స్మశానం అంటూ బోర్డు పెట్టాడంతో ఆ వివాదం అక్కడితో ముగిసింది.ఏమి జరిగిందో తెలియదుగాని.. రెండు రోజుల నుంచి స్మశానం ప్రాంతంలో మళ్లీ చదునుచేసే కార్యక్రమాలు ప్రారంభం కావడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చౌదరి కుటుంబీకులు కట్టుకున్న మొత్తం స్మశానాన్ని పూర్తిగా చదును చేసారు.రోడ్డుకు మరోవైపు కొత్తగా స్మశానం నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.స్మశాన వాటికలో పరశురాం చౌదరి సమాధి సగం కూల్చేసే దృశ్యాలు కంటపడుతూ ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జమీందారుగా వెలుగొందిన పరశురాం చౌదరి సమాధి నేడు వ్యాపారులు చేతుల్లోకి వెళ్లి దిష్టిబొమ్మగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా జమీందారులకు ఉన్న స్మశాన స్థలం పీకేసి కొత్తగా వేయడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.కంబిరిగాం గ్రామానికి వచ్చే దారిలో స్మశాన వాటిక దిక్కులు మార్చడం గ్రామానికి అరిష్టం కానుందని కొందరు పెద్దలు వ్యాఖ్యానిస్తున్నారు.ఇదిలా ఉండగా వ్యాపారికి విక్రయించిన భూమిలో కొంతభూమి కొలతల్లో తక్కువ రావడం వల్ల స్మశానాన్ని ఆక్రమించినట్లు ప్రచారం జరుగుతోంది.ఆ ప్రాంతంలో జరుగుతున్న నిర్మాణంపై సంబంధిత వ్యాపారులకు ఎవరు ప్రశ్నించినా అంతా సవ్యంగానే పనులు జరుగుతున్నాయని,తాము కొనుగోలు చేసిన స్థలంలో పనులు చేసుకుంటే తప్పేమి ఉందని ప్రశ్నిస్తుండడం కొసమెరుపు.ఈ వ్యవహారంపై స్థానిక రెవిన్యూ అధికారులు స్పందించి పనులు తాత్కాలికంగా నిలుపుదల చేయాలని వ్యాపారులను కోడంతో పనులు నిలుపుదల చేసారు.దేవాలయంగా భావించే స్మశానం,అందులో ఉన్న సమాధులు కూల్చడం పట్ల గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వాస్తవికులకు పెన్షన్లను అందజేయాలి

**- ఏ పథకమైనా అర్హులకు అందాలి - శాసనసభ్యులు గొండు. శంకర్**



**శ్రీకాకుళం, ఆగస్ట్ 24, మేజర్‌న్యూస్:** వాస్తవికులకు పెన్షన్లను అందజేయాలని, ఏ పథకమైనా అర్హులకు అందాలని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, మాట నిలబెట్టుకుందని, దివ్యాంగులకు ఇస్తున్న పింఛన్లు నిలిపివేసేందుకు పన్నాగాలు పన్నుతోందనటం వైసిపి పార్టీకి, సరికాదన్నారు. రీ వెరిఫికేషన్, రీఎసెస్మెంట్ పేరున, మళ్లీ వైద్యుల వద్దకు వెళ్లి సర్టిఫికెట్లు తెచ్చుకుంటే అసలైన వారికి న్యాయం జరుగుతుందన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గం, గార మండలం అంపోలు గ్రామంలో కొల్లి అప్పారావు లలిత దంపతులు ఆర్థిక పరిస్థితుల కారణంగా, ఆత్మహత్య చేసుకొన్నారని, వారి కుటుంబానికి, రిమ్స్ హాస్పిటల్ లో పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. అలాగే అప్పారావు లలిత దంపతుల కుమార్తెకు జీవిత బరోషా కల్పిస్తామని, తక్షణ సాయం కింద కుమార్తెకు, జిల్లా కలెక్టర్ రెండు లక్షల రూపాయలను ప్రకటించారని, ప్రభుత్వ పరంగా నేను కూడా అండగా ఉంటానన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలో అసత్య ప్రచారాలకు పాల్పడితే సహించేదిలేదని, కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని, ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. అనంతరం బాలికతో మాట్లాడి వివరాలను నమోదు చేసి, పూర్తి వివరాలను తెలుసుకోవాలన్నారు.

## స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ...



**నరసన్నపేట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో స్మార్ట్ రైస్ కార్డులను తహసీల్దార్ సత్యనారాయణ, డిటి రామకృష్ణ డీలర్లకు ఆదివారం అందజేశారు. మండలానికి సంబంధించిన 22,992 స్మార్ట్ రైస్ కార్డులు సంబంధిత డీలర్లకు, కార్డు దారులకు పంపిణీ నిమిత్తం అందజేయడం జరిగినది తహసిల్దార్ తెలియజేశారు. ఏటీఎం కార్డు సైజులో, క్యూఆర్ కోడ్ తో రైస్ రేషన్ కార్డ్ ముద్రించబడింది. డీలర్లు సోమవారం కార్డు దారులకు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డి టీ, రెవెన్యూ సిబ్బంది డీలర్లు పాల్గొన్నారు...

## ఎల్ ఎన్ పేట మండలాన్ని టెక్కలి నుంచి శ్రీకాకుళం డివిజన్‌కు మార్చాలి



**ఎల్ ఎన్ పేట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** లక్ష్మీనర్సుపేట మండలాన్ని శ్రీకాకుళం డివిజన్లో మార్చాలని ఎల్ ఎన్ పేట అన్ని గ్రామ పంచాయతీల ఇరు వర్గాల ప్రజాప్రతినిధులు, ప్రజలు ఏకపక్ష నిర్ణయంతో మండలంలోని మోదుగువలస శివాలయం వద్ద తీర్మానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతములో శ్రీకాకుళం డివిజన్ లో ఉండేది. మా యొక్క రెవిన్యూ అవసరాలుకు సులభంగాయుండేది. అప్పుడు లక్ష్మీనర్సుపేట మండల కేంద్రం నుండి శ్రీకాకుళం వెళ్ళుటకు సుమారుగా 30 కిలోమీటర్ల దూరం మరియు బస్సు సౌకర్యం కూడా చాలా అనుకూలంగాయుండేది. కాని సదరు డివిజన్ మార్పులో ప్రజలు అభిప్రాయాలును, ఇష్టాన్ని పరిగణలోకి తీసుకోకుండా గత ప్రభుత్వం వారు తీసుకున్న నిర్ణయంతో శ్రీకాకుళం రెవిన్యూ డివిజన్ నుంచి టెక్కలి రెవిన్యూ డివిజన్ కు మార్చివేసితిరి. దాని వల్ల సదరు రెవిన్యూ సమస్యలు, రైతులు యొక్క పనులు కోసం టెక్కలి వెళ్లి వచ్చేందుకు మా మండలం నుండి హిరమండలం వరకు ఒక బస్సు, హిరమండలం నుండి పాతపట్నం వరకు ఒక బస్సు, పాతపట్నం నుండి టెక్కలి వరకు ఒక బస్సు ఇలా మూడు బస్సులు మారుతూ సుమారుగా 60 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి గత మూడు సంవత్సరాలు నుండి సదరు మండల అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నాము. కనుక లక్ష్మీనర్సుపేట మండలాన్ని టెక్కలి డివిజన్ నుండి శ్రీకాకుళం డివిజన్ కు మార్పు చెయ్యాలని, అలాగే శ్రీకాకుళం జిల్లాలో కొనసాగించాలని మండల గ్రామపంచాయితీ ప్రజలు తరుపున ఈ తీర్మాణాన్ని అందరి ఏకాభిప్రాయంతో ఆమోదించి తీర్మానించడమైనది. ఈ కార్యక్రమంలో మండల ఇరువర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.




## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం

**రాష్ట్ర టిడిపి కార్యదర్శి, కళింగ వైశ్య సాధికారిక సమితి కన్వీనర్ గోవిందరాజులు**



**కోటబొమ్మాళి, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్ర టిడిపి కార్యదర్శి, టిడిపి కళింగ వైశ్య సాధికారిక సమితి కన్వీనర్ బోయిన గోవిందరాజులు అన్నారు. ఆయన ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మంత్రి వర్గ సభ్యులు నిరంతరం ప్రజలతో మమేకమై అభివృద్ధి, సంక్షేమాలు అందిస్తున్నారని, అది చూసి ఓర్వలేకనే ప్రతి పక్షాలు లేనిపోని అవాకులు, చవాకులు ఆడుతున్నారని అయన అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో సఖ్యత పెట్టుకొని అక్కడ నుంచి రావాల్సిన నిధులను తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి దోహదపడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో కేంద్రంతో సఖ్యత లేక అభివృద్ధి కుంటుపడే విషయం ప్రజలకు తెలుసన్నారు. వ్యాపారులు, కులవృత్తులవారు సుభిక్షంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో ఏద్కైన నిర్మించుకోవాలన్న తగిన రుసుము చెల్లించినప్పటికీ కాల వ్యవధి బాగా ఉండేదని, కూటమి ప్రభుత్వం నాలా టాక్స్ రద్దు చేయటం హర్షనీయమన్నారు. పలితంగా గ్రామ పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి కలుగుతుందన్నారు. గతంలో కోటబొమ్మాళి మేజరు పంచాయతీ సర్పంచ్‌లుగా నేను, నా సతీమణి పని చేశామని, పంచాయతీల విషయమై ఎన్నో పోరాటాలు చేశామన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు రైతాంగం కోసం ఎన్నో అబివృద్ధి కార్యక్రమాలు తీసుకు వచ్చారని, వ్యవసాయ యాంత్రీకరణకు , రైతులకు శిక్షణలు ఇస్తూ యంత్రాల కొనుగోలు పై 90శాతం సబ్సిడీ ఇస్తూ రైతులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదుకున్నారు అని అన్నారు. గత ప్రభుత్వంలో ఎత్తిపోతల పథకాలు పూర్తిగా పని చేయకపోవడం, ఉన్న పరికరాలు అపహారణకు గురికావడం విచార కరమన్నారు. నేటి ప్రభుత్వం మంత్రి అచ్చెన్నాయుడు ఆద్వర్యంలో అన్ని ఎత్తిపోతల పథకాలు పని చేస్తున్నాయని మెట్ట ప్రాంతలకు సైతం సాగునీరు అందుతుందని, త్కెలాండు వారకు నీరందుతుందన్నారు. అలాంటి మంత్రిపై లేనిపోని మాట్లాడడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్రి అప్పారావు, సాసుమహంతి ఆనందరావు, కోరాడ పెద్ద గోవిందరావు, చిన్న గోవింద తదితరులు ఉన్నారు.

# 76 వార్డు అభివృద్ధి దిశగా ముందుకు..



- జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు
- సామాజిక భవనం ప్రారంభం.

పెద గంట్యాడ ఆగస్టు24, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 76 వార్డు భారత్ నగర్ లో సుమారు రూ. 15లక్షల తో సామాజిక భవనం నిర్మించారు. ఆదివారం వార్డు కార్పొరేటర, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు లో ఉన్న గ్రామాలను టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సహాయ సహకారాలతో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్తున్నామని తెలిపారు. అన్ని గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తాగునీరు ఇలా అన్ని మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేశామని తెలిపారు. కార్యక్రమంలో కూన వెంకట్రావు, రెడ్డి, జీలకర్ర , రమణ, రమణ, సురేష్ , పీత నాగరాజు, శంకర్, బొడ్డు సత్యారావు, లక్ష్మి, సతీష్, రాజా, నాగు, సోములు, మూర్తి, రాము నాయుడు, తిరుపతి రావు, గెద్దం రమణ,సెక్రటరీ బల్ల సురేష్, సత్తిబాబు, నాయుడు, జిలకర లక్ష్మణ్ కుమార్ (చంటి),తెలుగుదేశం, బిజెపి,జనసేన నాయకులు,కూటమిజి కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు జీవీఎంసీలో పీజీఆర్ఎస్



విశాఖపట్నం, ఆగస్టు24, మేజర్ న్యూస్ : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖనగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.కావున, నగరంలో పారిశుద్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు, హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ఆగస్టు 25 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

# నేడు జోన్ 3లో తాగునీటికి అంతరాయం

**జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

విశాఖపట్నం, ఆగస్టు24, మేజర్ న్యూస్ : జి.వి.యం.సి. జాన్ 3 లో గల టి. ఎస్.ఆర్ నుంచి హై లెవెల్ రిజర్వాయర్ కు వచ్చే ప్రధాన పంపింగ్ మెయిన్ లైను మంచి నీటి సరఫరా చేయు 450 ఏం ఏం దయా పైప్ లైను మరమత్తులకు గురైనందున సదరు మరమత్తులు వెంటనే జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు చేపట్టారని, కావున సోమవారం ఈ దిగువ తెలిపిన ప్రాంతములకు మంచి నీటి సరఫరాలో తాత్కాలికంగా అంతరాయ ము కలుగునని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు ఆదివారం తెలియజేశారు.తాగునీటికి అంతరాయం కలుగు ప్రాంతాలు: జోన్ – 3 వార్డ్ నం. 20 ఈస్ట్ పాయింట్ కాలనీ, పెదవాల్తేర్, వార్డ్ నం. 21 తమిళ్ వీధి, విద్యానగర్ కాలనీ, రెల్లి వీధి, ఏ.యూ. అవుట్ గేట్ డౌన్, ఓల్డ్ సిబిఐ డౌన్, మైత్రి నగర్, వినయగార అపార్ట్మెంట్స్, స్విమ్మింగ్ పూల్ ఏరియా, పాండురంగాపురం, బీచ్ రోడ్ సబ్మెరైన్, ఒషన్ వ్యూ లేఔట్, చినవాల్తేర్ మొదలైనవి.వార్డ్ నం. 22 బాలాజీ నగర్, టైమ్స్ ఆఫ్ ఇండియా, సిద్దార్థ నగర్,వార్డ్ నం. 24 ఓల్డ్ రేసపువానిపాలెం, వినాయక నగర్, తులసిపేట, స్వర్ణభారతి స్టేడియం పరిసరాలు.వార్డ్ నం. 27 అశోక్ నగర్, రామటాకీస్ రోడ్, శ్రీనగర్, బుద్దిడి పార్క్ రోడ్, రెడ్డి హాస్పిటల్ రోడ్, శ్రీనగర్ సాయిబాబా దేవాలయం రోడ్, ద్వారకానగర్ రోడ్ నం.1 నుండి 6 లైన్ వరకు, అమర్ నగర్ చర్చి రోడ్, సి.బి.యం. కాంపౌండ్, రామటాకీస్ లేడీస్ బుకింగ్ రోడ్.జోన్ – 4 వార్డ్ నం. 28 ఫాకర్స్ లేఔట్, కైలాస మెట్ట, రామ్ నగర్ మొదలైన ప్రాంతాల్లో తాగునీటికి అంతరాయం కలుగున్నారు.కావున, ప్రజల త్రాగునీటికి కలుగు అసౌక ర్యానికి చింతిస్తూ , తాగునీటికి ఇబ్బందులు కలగకుండా ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయబడుతుందని, పై తెలి పిన ప్రాంతాల ప్రజలు జీవీఎంసీ కి సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ కోరారు.

# లీలా సుందరయ్యనగర్‌లో వినాయకని పందిరి రాట



ఆరిలోవ, ఆగస్టు24, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 12వ వార్డులో గల లీలా సుందరయ్య నగర్ గ్రామంలో శ్రీ వరసిద్ది వినాయక నవరాత్రుల్లో భాగంగా శ్రీ వరసిద్ది వినాయక ఎల్లో బాయ్స్ ఆధ్వర్యంలో పందిరిరాట వేశారు. ఈ పూజా కార్యక్రమంలో ముందుగా పసుపువినాయకునికి పూజ చేసి అనంతరం పందిరి రాటకు, కంకణాలకు పంతులు చే పూజ చేయించి కంకణాలను ధరించి పందిరి రాటను కాలనీ ప్రజల చేతులు మీదుగా వేశారు.గత 22 సంవత్సరాలనుండి మా గ్రామంలో శ్రీ వరసిద్ది వినాయకుని పూజ,అన్నసమారాధన కాలనీ సభ్యుల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహిస్తున్నామని గ్రామ అధ్యక్షులు, విశాఖ పార్లమెంట్ కమిటీ జిల్లా కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వీసం నాగు, కంబె అప్పలరాజు, కర్రి సూర్యనారాయణ రెడ్డి,టి.పాపారావు,వి కొండలరావు గురజాపు మోహన్, వాసు, అనంత్, సాయి,వివేక్, తరుణ్, కార్తీక్, భార్గవ్, గౌతమ్, ఏడువాక శ్రీమహాలక్ష్మి, రమణమ్మ,మణి,చిన్న లక్ష్మి, పూజ, రోజా తదితరులు పాల్గొన్నారు.

# దంతవైద్య శిబిరానికి విశేష స్పందన



గాజువాక ఆగస్టు24, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 71 వ వార్డు పరిధి దుర్గా నగర్ ప్రాంతంలో కొలువు దీరిన దుర్గా గణపతి సమేత మహా యజ్ఞ సరస్వతి దేవాలయ కమిటీ అధ్యక్షులు ఆకుల అప్పలసూరి జన్మదినం సోమవారం జరగనుంది. ఈ సందర్భంగా ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో మెగా దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల అప్పలసూరి మాట్లాడుతూ దుర్గమ్మ వారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. వార్డులో ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యం తో ఉండాలనే లక్ష్యంతో అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో డా శ్రీనివాస్ పర్యవేక్షణ లో మెగా దంత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో ప్రజలకు దంత సమస్యలు రాకుండా ఉండేందుకు తీసుకోవలసిన పలు జాగ్రత్తలు, సూచనలు తెలియజేశారు. వార్డు పరిసర ప్రాంతంలో ఉన్న పేదవారి కోసం తన వంతు సహాయంగా తన జన్మదిన సందర్భంగా ఈ మెగా దంత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ దంత వైద్య శిబిరంలో సుమారు 100 మందికి పైగా పేదవారికి ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**నాగవంశం కార్పొరేషన్ చైర్మన్‌కి అభినందనలు తెలిపిన**

# గాడు తాతి నాయుడు



తగరపువలస ఆగష్టు 24 మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన ఏరుబోతు రమణారావు గారిని విజయవాడలో ఆయన నివాసంలో కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసిన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం మండలం లక్ష్మీపురం అయ్యప్పస్వామి సేవాపీఠం ధర్మకర్త గాడు తాతి నాయుడు కనకల వెంకటరమణ భీమిలి నాగవంశీయుల ప్రతినిధి మొకర నర్సింగరావు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పశుమాంసం పట్టివేత

- ఇద్దరినీ అదుపులో తీసుకున్న ఆరిలోవ పోలీసులు
- మరో ఇద్దరు పరార్

ఆరిలోవ, ఆగస్టు 24, మేజర్ న్యూస్: హనుమంతువాక జాతీయ రహదారిలో భారీగా పశు మాంసాన్ని తరలిస్తున్న వాహనాన్ని ఆరిలోవ పోలీసులు పట్టుకొని ఇద్దరిని అదుపులో తీసుకున్నారు. ఆరిలోవ శాంతిభద్రతల ఎస్సై పల్లా శంకర్ యాదవ్ అందించిన వివరాలు ప్రకారం... విజయనగరం నుండి రాజమండ్రి కి వెళ్తున్నా ఏపీ 39 సిహెచ్ 2550 నెంబర్ గల మినీ వ్యాన్ లో 8640 కేజీల పశుమాంసాన్ని తరలిస్తుండగా పోలీసులకు అందిన సమాచారం మేరకు హనుమంతవాక జాతీయ రహదారిలో తనిఖీలు నిర్వహించగా.. పోలీసులకు అక్రమంగా మినీ వ్యాన్ లో తరలిస్తున్న పశు మాంసాన్ని పట్టుకున్నారు. పట్టుకున్న వాహనాన్ని తనిఖీ చేయగా పోలీసులు ఆశ్చర్యపోయారు. మినీ వ్యాన్ లో 8640 కేజీల పశుమాంసం ఉన్నట్లు గుర్తించారు. దీంతో వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించి ఇద్దరినీ అదుపులో తీసుకున్నారు. పశు మాంసాన్ని వెటర్నరీ విభాగానికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. వ్యాన్ డ్రైవర్లు రొంగలి శ్రీహరి, చెప్పాడా వెంకటరమణ ను అదుపులో తీసుకొని వారిపై కేసు నమోదు చేశారు. వెల్లంకి కి చెందిన జగ్గారావు, ఎండి ఇషాద్ అనే ఇద్దరు వ్యక్తులు పరారీ లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్సై పల్లా శంకర్ యాదవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# పెంటకోట గ్రామంలో హెూంమంత్రి అనిత పర్యటన

**పాయకరావుపేట ఆగస్టు24, మేజర్ న్యూస్ :** పాయకరావుపేట మండలం పెంటకోట గ్రామంలో హెూం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఆమెకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. అడుగడుగున మహిళలు హారతులు పట్టి ఘనంగా స్వాగతం చెప్పారు.గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో మంత్రి అనిత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డా. బీఆర్. అంభేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద రూ. 2 కోట్ల నిధులతో ఏర్పడనున్న బహుళార్థకసాధక మత్స్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు. అలాగే, రూ. 1.52 కోట్ల నిధులతో పెంటకోట, అరట్లకోట కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వంలో పెంటకోటలో

**●అపూర్వ స్వాగతం పలికిన గ్రామస్తులు**
**●గత ప్రభుత్వంలో పెంటకోట గ్రామాన్ని పట్టించుకోలేదు ● జగన్ మానసిక స్థితి సరిగ్గా లేదు.. ● హెూం మంత్రి అనిత**

కల్వర్ట్‌ను పట్టించుకోలేదని, ఎన్డియే ప్రభుత్వంలో పెంటకోట గ్రామాన్ని అన్ని విధాలగా అభివృద్ధి చేస్తామని అన్నారు.

గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసి, ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టారని గుర్తు చేశారు. పాయకరావుపేట చరిత్రలో



ఎన్నడులేనివిధంగా 44,000 మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు.మంత్రి పదవితో నాకు బాధ్యతలు మరింతగా పెరిగాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సంక్షేమం, అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. వైసిపి హయాంలో ఒక్క రోడ్డయినా వేసారా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో బుర్ర లేకుండా పని చేశారని,ఎన్డీఏ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని అన్నారు. 2028 నాటికి నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్ మొదటి దశ పనులు పూర్తి అవుతాయని, స్టీల్ ఫ్లాంట్, బల్క్ డ్రగ్ పార్క్ ద్వారా భారీగా ఉద్యోగాలు రానున్నాయని చెప్పారు. జగన్ మానసిక స్థితి సరిగా లేదని, జగన్ చంద్రబాబు వయస్సుకైనా గౌరవం ఇవ్వడం లేదు అంటూ మంత్రి అనిత తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

# కోటిలింగాల గణపతిని దర్శించిన బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్




**ములగాడ,ఆగస్టు 24 (మేజర్ న్యూస్) :** నక్క వాని పాలెం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రతిష్టించిన కోటిలింగాల గణపతి ని ఆదివారం బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ దర్శించుకున్నారు.విశాఖ జిల్లా పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం నక్కవాని పాలెం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో లంబోదర అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా కోటిలింగాల నిర్మిత గణపతి ప్రతిష్టాపన భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. వేల సంఖ్యలో కోటిలింగాలతో తీర్చిదిద్దిన గణపతి విగ్రహం భక్తులకు విశేష ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా 15 అడుగుల ఎత్తైన నంది విగ్రహాన్ని కూడా ప్రతిష్టించారు. ఆ విగ్రహం భక్తులను ఆకట్టుకుంటూ, ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత అలరించింది.ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీసీవై పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ, "వినాయక చవితి అనేది ఏకతా, శుభం, శక్తి, సద్గుణాలకు ప్రతీక. కోటిలింగాలతో తీర్చిదిద్దిన గణపతి రూపం విశాఖలో భక్తులకు ఒక అద్భుత అనుభూతి కలిగిస్తోంది. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తి, విశ్వాసాలను పెంపొందిస్తాయి" అని తెలిపారు. ట్రస్టు చైర్మన్ మొల్లి శ్రీనివాసు, ట్రస్టు అధ్యక్షులు మొల్లి గోవర్ధన్ లను రామచంద్ర యాదవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పొట్టి మూర్తి, నక్క లక్ష్మణరావు, వురుకూటి హరిబాబు, గంగాధర్, మొల్లి మోహన్ రావు, మువ్వల కనకరాజు, యోగేంద్ర, పుర్రె అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గాభవాని అమ్మవారి ఆలయ వార్షికోత్సవం



**ఆనందపురం, ఆగస్టు 24 (మేజర్ న్యూస్) :** ఆనందపురం గ్రామంలోని ఎస్సీ బీసీ కోలనీలో దుర్గాభవాని అమ్మవారి ఆలయం 7వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆదివారం ఉదయం అమ్మవారికి సుప్రభాతం, పంచామృతాభిషేకం నిర్వహించగా, వేద పండితులచే గణపతి పూజ, అష్టదిక్కుల పూజ, చండీ హెూమం, పూర్ణాహుతి వంటి వైభవమైన హెూమాలు జరిగాయి.మధ్యాహ్నం భక్తులందరికీ అన్నసమారాధన ఏర్పాటు చేయగా, సాయంత్రం 5:30 గంటలకు అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య భవ్యంగా జరగనుంది.ఈ సందర్భంగా ఆలయంలో 3000 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆలయ పూజారి కడమంచి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైసిపి యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి చందక అప్పలస్వామి,శినగం రామారావు, వేములవలస కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు రౌతు నాగరాజు, చందకు శంకర్రావు, మేడిశెట్టి రాంజీ కమిటీ అధ్యక్షులు కెల్లా రమణ ఉపాధ్యక్షులు మక్కువ అప్పారావు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలిపల్లి పెంటయ్య, ఉంగరాల శ్రీను, కేల్ల శ్రీను,, ధనియాల అప్పలనారాయణ, మేడిశెట్టి రాంజీ, కంది వెంకన్న, చందకఅప్పల నాయుడు లంకలపల్లి అప్పలరాజు, రౌతు గోపి,ఆదాడ సత్యారావు, ధనియాల సాయి, లంకలపల్లి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ





**దువ్వాడ/ గాజువాక, ఆగస్టు24, (మేజర్ న్యూస్) :** దువ్వాడ పరిధి మంగళపాలెంలోని టిడ్కో గృహ లబ్ధిదారులకు ఆదివారం మట్టి వినాయక ప్రతిమలు, వినాయక వ్రత పుస్తకాలను సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి. ఆనంద్, టిడ్కో గృహ లబ్దిదారు ల సంఘ ప్రతినిధులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ టిడ్కో గృహ లబ్ధిదారులు వినాయక చవితి పండుగ ను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో టిడ్కో గృహ లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇంకా ఈ కార్య క్రమంలో టిడ్కో గృహ లబ్ధిదారులు రోక్కాం శ్రీనివాస్‌రావు, పి.అప్పల రాజు, ఎస్.భాస్కర్ రావు , కె.రమణి , వి.వాణి , ఆర్ రాహుల్ పాల్గొన్నారు .

**పెద గంట్యాడ , ఆగస్టు24 (మేజర్ న్యూస్):** లంబోదర శ్రీ శక్తి టిడ్కో హౌసింగ్ పెద గంట్యాడ ఆధ్వర్యం లో ఆదివారం టిడ్కో గృహ సముదాయం లో టిడ్ కో గృహ లబ్ధి దారులకు సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్ , స్వాతి ప్రమోటర్ చైర్మన్ స్వాతి కృష్ణా రెడ్డి ఆధ్వర్యం లో ఎం.మణి మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేసారు . ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ స్వాతి ప్రమోటర్ ఆధ్వర్యం లో మట్టి వినాయక ప్రతిమలు టిడ్ కో లబ్ధి దారులకు పంపిణీ చేయడం శుభపరిణామ మని అన్నారు. దయాళ్ నగర్ టిడ్కో గృహ లబ్ధిదారులు వినాయక చవితి పండుగ ను ఘనంగా జరుపుకోవాలని సూచించారు . ఇంకా ఈ కార్యక్రమం లో సంఘం ప్రతినిధులు కె.రమణి ,పి.లక్ష్మీ , బి.ప్రమీలా కుమారి , వరలక్ష్మి , ఆలియా , పి.అప్పల రాజు , ఎస్. భాస్కర్ రావు , కసి రెడ్డి నూకరాజు ( ఎక్సఆర్మీ) పాల్గొన్నారు.

## పాలకొండ నియోజకవర్గంలో ఎరువుల కొరత లేకుండా చూడాలి



**పాలకొండ, ఆగస్టు 24,మేజర్ న్యూస్ :** పాలకొండ నియోజకవర్గంలో ఎరువుల కొరత లేకుండా చూడాలని వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని విజయవాడ క్యాంపు కార్యాలయంలో పాలకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు కలిశారు. ఈ సందర్భంగా ఎరువుల కొరతతో పాటుగా నియోజక వర్గంలో వివిధ సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలు, నిధులు గురించి చర్చించారు. వీరితో పాటుగా పాలకొండ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వాకముడి అనీల్ , టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ జాడ శ్రీధర్, వీరఘట్టం మండల టీడీపీ అధ్యక్షులు ఉదయాన ఉదయ్ , ఎంపీటీసీ సభ్యులు మజ్జి నవీన్, ముఖ్య నాయకులు ఉమా, గొర్లె గౌరునాయుడు, మిడితాన ప్రసాద్ పాల్గొన్నారు.




## సైక్లింగ్‌ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాలనుసారం ఫిట్ ఇండియా కార్యక్రమం





**పార్వతీపురం, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం మనమందరి జీవన శైలిలో ప్రతిరోజూ ఎక్కువగా మోటార్ సైకిల్స్ మరియు కార్లలో ప్రయాణించడం జరుగుతుందని, ఆధునిక సౌకర్యాలతో జీవనం సాగిస్తున్నప్పటికీ, శారీరక చురుకుదనం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రోజు రోజుకూ పెరుగుతున్నాయని డిఎస్పీ తెలిపారు. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం ప్రస్తుత కాలంలో అత్యంత ముఖ్యమని అందులో భాగంగా తమ దైనందిన జీవనశైలిలో కొంత సమయం సైక్లింగ్‌ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, సైక్లింగ్ సాధారణ ఆరోగ్యపరిరక్షణ కోసం ఒక సరళమైన, సురక్షితమైన మార్గమని, ఇది కేవలం శరీరానికి మేలు చేయడం మాత్రమే కాక, పర్యావరణానికి కూడా మేలు చేస్తుందని తెలిపారు. పోలీస్ సిబ్బంది ప్రతి రోజు విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి సమయంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం తప్పనిసరని కావున సైక్లింగ్‌ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం, ఆరోగ్యాన్ని కాపాడుకొనే విధంగా చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని డిఎస్పీ తెలిపారు. ఈ సైకిల్ ర్యాలి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి మొదలుపెట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు నిర్వహించారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల అధికారులు వారి సిబ్బందితో వారి పరిధిలో ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సైకిల్ ర్యాలిని నిర్వహించారు. ఈ సైకిల్ ర్యాలీలో ఏఆర్ డిఎస్పి థామస్ రెడ్డి, ఆర్ఐలు రాంబాబు, నాయుడు, ఆర్ఎస్సైలు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎరువుల అమ్మకాలు సక్రమంగా లేకపోతే చర్యలు తప్పవు

### – విజిలెన్స్ సిఐ రవి ప్రకాష్



**పాచిపెంట, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి ప్రకాష్ పాచిపెంట మండలంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనికీ చేశారు. స్థానిక ఎస్ ఐ కే వెంకట సురేష్ తో కలిసి తనిఖీ నిర్వహించారు. ఎక్కడైనా అక్రమ నిల్వలు వున్నా లేదా అధిక ధరలకు అమ్మకాలు జరిపినా లేదా ఎరువులు పక్కదారి పట్టించిన శాఖ పరంగా తీవ్రమైన చర్యలు



ఉంటాయి అని తెలిపారు. ఇకపై 24 గంటలు ఎరువులపై పూర్తి స్థాయి నిఘా ఉంచడం జరుగు తుందని, ఆంధ్ర ఒడిస్సా చెకపోస్ట్ దగ్గర కూడా పూర్తిగా నిఘా ఉంచడం జరుగుతుంది అని తెలిపారు. ఈ పాస్ రిజిస్టర్ లు, లైసెన్స్‌లు పరిశీలించి మండలంలో ఎరువులు ఆ మండలంలో వున్న రైతులకు మాత్రమే ఇవ్వాలని అన్నారు. చిన్న సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎక్కడైనా అనధికారిక విక్రయాలు జరిగితే స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తో కలిసి కేసులు బుక్ చేయాలని వ్యవసాయ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు పాల్గొన్నారు.

## మాజీ జడ్పిటిసి శకుంతలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన పాముల పుష్ప శ్రీవాణి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 24 (మేజర్ న్యూస్) :** జియ్యమ్మ వలస మండలం, రామినాయుడు వలసలో శనివారం చనిపోయిన మాజీ జెడ్పీటీసీ రెడ్డి శకుంతలమ్మ కుటుంబాన్ని అలాగే గవరంపేట గ్రామంలో బాబురావు కుటుంబాన్ని, అలాగే పెదబుడ్డిడి విలేజ్ లలో పలు కుటుంబాలును పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరిక్షిత్ రాజు, మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీ వాణీ లు ఆదివారం పరామర్శించారు. వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు. మీ కుటుంబాలకు వైఎస్ఆర్సిపి పార్టీ ఎల్లప్పుడు భరోసా ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎదురు కర్రలతో రెండు గ్రామాల మధ్య వారిధి

### కొండరేజారు–బల్ల కిష్టాపురం మధ్య నిలిచిపోయిన రోడ్డు పనులు

### కాల్వపై ఎదురు కర్రలతో వంతెన నిర్మించుకున్న ఇరు గ్రామస్తులు

### మంత్రి జోక్యం చేసుకొని రోడ్డు పనులు ప్రారంభంచాలని విజ్ఞప్తి

**మక్కువ, ఆగస్టు 24,(మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం, సమీప సీతానగరం మండలం గ్రామస్తులు తమ గ్రామా నికి వెళ్లేందుకు వెదురు కర్రలతో వినూత్నంగా పురాతన వంతెన నిర్మించు కున్నారు. ఈ నేపథ్యంలో గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాల నాయుడులు జోక్యం చేసుకొని తమ గ్రామాల మధ్య నిర్మిస్తున్న రోడ్డు పనులు పునః ప్రారంభించాలని రెండు గ్రామాల ప్రజలు విధులు కర్రలతో వంతు నిర్మించి వినూత్న రీతిలో సందేశం పంపారు. మక్కువ మండలం కొండరేజేరు గ్రామం నుండి సీతానగరం మండలం బల్లకృష్ణాపురం గ్రామాలను కలుపుతూ రోడ్డు పనులు ప్రారంభించారు. అయితే రోడ్డు పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీంతో కొండరేజారు, బల్ల కృష్ణాపురం ఇరు గ్రామస్తులు రాకపోకలు సాధించేందుకు మద్యన కాల్వ అడ్డంకిగా ఉంది. రోడ్డు నిర్మాణం పూర్తైతే ఈ కాల్వ పై వంతెన నిర్మించాల్సి ఉంది. రోడ్డు పనులు నిలిచిపోవడంతో వంతెన పనులు కూడా జరక్కుండా నిలిచి పోయాయి. దీంతో రెండు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ నేపథ్యంలో ఇరు గ్రామస్తులు ఆలోచన చేసి వెదురు కర్రలతో కాల్వపై వంతెన నిర్మించి, పురాతన వంతెన నిర్మించామంటూ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో పాటు మక్కువ మండల పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాలనాయుడుకు మేఘసందేశం పంపడం విశేషం.! ఇప్పటికైనా తమరు జోక్యం చేసుకొని రోడ్డు పనులు పునః ప్రారంభించి తమ ఇబ్బందులను తీర్చాలని కోరుతున్నారు.



## సీఐటీయు 11వ జిల్లా మహా సభలు జయప్రదం చేయండి




**సీతానగరం, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా సీఐటీయు 11వ జిల్లా మహాసభలు సెప్టెంబర్ 13–14తేదీల్లో పాలకొండలో జరుగు మహా సభలను జయప్రదం చేయండి అని కోరుతూ గోడ పత్రికలు విడుదల చేసిన సిఐటియు నాయుకులు. ఈ మేరకు సీఐటీయు మండల కార్యదర్శి గవర వెంకటరమణ మాట్లాడుతూ కార్మికులు స్వాతంత్రకు పూర్వమే పోరాడి సాధించుకున్న 8గంటల పని హక్కును హరిస్తూ 12 గంటల పని విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకు వచ్చాయి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయడం లేదు, కార్మికులకు రక్షణగా ఉన్న 44 రకాల చట్టాలను కుదించి నేడు నాలుగు లేబర్ కోడ్ లగా మార్పు, రాత్రిపూట మహిళల చేత పనిచేయడం అన్యాయమని ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడి తాము సాధించుకున్న హక్కుల సాధనకై సెప్టెంబర్ నెల 13 14 తేదీల్లో జరుగుతున్న జిల్లా మహాసభలను అన్ని వర్గాలకార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, రాయపల్లి రాము, వై,శాంతి కుమారి, టి.రమేషు, జె.గౌరీ, పి.గౌరమ్మ, వసంత తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటింటికీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**బాడంగి, ఆగస్టు 24 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నేటి (సోమవారం) నుంచి ప్రారంభం కానుంది. గ్రామ సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళి కార్డులను అందజేయనున్నారని తహసిల్దార్ కే సుధాకర్ అన్నారు ఆదివారం ఓ సందర్భంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 25 నుంచి 31 లో తేదీ వరకు గ్రామ సచివాలయం సిబ్బంది ఇంటింటికీ కార్డుల పంపిణీ అదేవిధంగా వచ్చేనెల 01 నుంచి 15 వరకు రేషన్ షాపు డీలర్ల ద్వారా పంపిణీ తదుపరి 16 నుంచి 20 వ తేదీ వరకు మరల గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారుఈ కార్యక్రమం ద్వారా మండలంలోని ప్రతి అర్హులైన కుటుంబానికి కొత్త స్మార్ట్ రేషన్ కార్డు తప్పనిసరిగా అందజేయబడుతుందని తహశీల్దార్ కె..సుధాకర్ తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ కార్డులు తప్పనిసరిగా పొందాలని ఆయన సూచించారు.

## టాంగ్ సూడో జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధం కావాలి




**విజయనగరం టౌన్ ఆగస్టు 24 మేజర్ న్యూస్ :** అస్సాం రాష్ట్రంలో త్వరలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ లోని 26 జిల్లాలనుండి గ్రామస్థాయి వరకు అభ్యర్థులు సన్నద్ధం కావాలని టాంగ్ సూడో స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డి.పోలారావు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 16న ఉత్తరాంధ్ర జిల్లాలకు గరివిడి లోను, నవంబర్ 22, 23 తేదీలలో రాష్ట్ర స్థాయి పోటీలను విశాఖపట్నంలోను జరుపుటకు నిర్ణయించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నుండి జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే అభ్యర్థులకు జాతీయ స్థాయి లో బంగారు పతకం సాధించిన తైక్వాండ్ ప్రకాష్ ద్వారా శిక్షణ అందించ బోతున్నట్లు తెలియజేసారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బండారు చంద్ర శేఖర్, పాండ్రంగి రుక్మాకరరావు, ప్రకాష్ రావు, చెరుకూరి నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ ఆరిశెట్టి సందీప్, రవికుమార్ ఎస్.అప్పారావు, బొండా రమేష్ ఉత్తరాంధ్ర జిల్లాల నుండి పలువురు సభ్యులు పాల్గొన్నారు.

### గ్రంథాలయం అంటే ఎంతో ఇష్టం..

## ఆదివారం చదవడం మాకిష్టం..



**తెర్లాం, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** స్థానిక గ్రంథాలయం అంటే ఎంతో ఇష్టం చదవడం అంటే మరీ మాకిష్టం అంటున్న పాఠకులు. ఆది వారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాల అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో చదవడం మాకిష్టం అన్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠకలను రంజంప చేసేందుకు పలు రకాల పుస్తకాలను సాహిత్యంతో కూడిన పుస్తకాలు సమకూర్చి పాఠకులకు అందించారు. అదేవిధంగా పిల్లలకు చిల్డ్రన్ క్లబ్ ఏర్పాటు చేసి వివిధ రకాల పోటీలను ఏర్పాటు చేశారు. ఆలీబాబా 40 దొంగలు అనే నీతి కథలు పిల్లలకు చెప్పి వారిచేత నీతి కథలు చదివించి వినిపించి భవిష్యత్తుకు చక్కని మార్గాన్ని సూచించేలా పలు కార్యక్రమాలను చేశారు. అనంతరం పలు రకాల పోటీలు నిర్వహించి వారిని ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో వారితోపాటు పాఠకులు విద్యార్థులు పిల్లలు ఉన్నారు.

### పలుపత్ర ద్రావణం-క్వాలిటీ ద్రవ జీవామృతంతో

## అధిక పంట దిగుబడి



**బాడంగి, ఆగస్టు 24 (మేజర్ న్యూస్) :** తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలంటే రైతులు సహజ వ్యవసాయ పద్ధతుల్లో భాగంగా పలుపత్ర ద్రావణం మరియు క్వాలిటీ ద్రవ జీవామృతంను పంట పొలాల్లో వినియోగించాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎం.టి. శ్రీను, ఎల్. వన్.పి. సూర్యలక్ష్మి రైతులకు సూచించారు.శనివారం బొబ్బిలి మండలం గొల్లపల్లి యూనిట్ పరిధిలోని ఎం.బూర్జి వలస గ్రామంలో వీరి ఆధ్వ ర్యంలో 200 లీటర్ల పలుపత్ర ద్రావణం, 400 లీటర్ల క్వాలిటీ ద్రవ జీవామృతంను సామూహికంగా తయారు చేసి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంటి,ఎల్ వన్ మాట్లాడుతూ పలుపత్ర ద్రావణం వలన పంటలకు తగినంత పోషకాలు లభిస్తాయి.క్వాలిటీ ద్రవ జీవామృతం వాడడం వల్ల నేలలోసూక్ష్మజీవుల సంఖ్య పెరిగి



భూసారశక్తిమెరుగవుతుంది. రసాయనాల అవసరం తగ్గిపోవడంతో రైతుల వ్యయభారం తగ్గుతుంది.పంటలు ఆరోగ్యకరంగా పెరిగి అధిక దిగుబడి వస్తుంది.రైతులు తాము కూడా ఈ పదార్థాలను క్రమపద్ధతిలో స్వయంగా తయారు చేసుకో వచ్చని, దానికి అవసరమైన పదార్థాలు సులభంగా లభ్యమవు తాయని వివరించారు. తయారీ ప్రక్రియలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, వాటిని సరైన రీతిలో వాడితే కలిగే లాభాలను రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వారి తో పాటు ఐసిఆర్‌పి, పువ్వుల కన్నమ నాయుడు, సీరాపు శ్రీరాములు, గొర్ల శ్రీరాములు, వజ్ర రాధా,గొర్ల సత్యవతి, తేల్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణం... ఆటో డ్రైవర్లకు శరగోపం...

### – ఫ్రీ బస్సు పథకాల వల్ల నష్టపోతున్నమన్న ఆటో డ్రైవర్లు ఆందోళన – తెర్లాంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన




**తెర్లాం, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పథకాలను ప్రవేశపెట్టి మాలాంటి బ్రతుకులను చిత్ర వధం చేస్తున్న ఉచిత పథకాలు మా పొట్ట కొడుతున్నాయని తెర్లాం ఆటో డ్రైవర్లు సంఘ నాయకులు తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆరుబయట సిఐటి జిల్లా నాయకులు పి. శంకర్రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటి యు నాయకులు శంకరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు కల్పించిన ఫ్రీ బస్సు సౌకర్యం ఆటో డ్రైవర్లకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు కరోనా వల్ల ఆర్థికంగా దెబ్బతిని దినదిన గండముల బ్రతుకుతున్న ఆటో డ్రైవర్లకు ఉచిత బస్సు ప్రయాణం మరింత నష్టాన్ని చేకూర్చిందనీ తమ ఆందోళన వ్యక్తం చేశారు .ప్రభుత్వం లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి 25000 ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఇలాంటి పథకాలుఅమలు చేసే ముందు ఆటో డ్రైవర్లుపై ప్రభుత్వం ఆలోచించి ఒక నిర్ణయం తీసు కోవాలని లేదా ప్రత్యామ్నాయం ఉపాధి కల్పించాలని వారి కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 21 రద్దు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని తీవ్రంగా విమర్శించారు. బ్రిటిష్ చట్టాల కంటే కఠినంగా తయారుచేసిన బి.ఎన్ 106(1)(2) చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. రవాణా రంగం ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల పన్నుల రూపంలో ఆదాయం సమకూ రుస్తుందని అయినప్పటికీ రవాణా రంగ కార్మికులకు ఆటో డ్రైవర్లకు ఒక సంక్షేమ చట్టాన్ని అమలు చేయకపోవడం ప్రభుత్వాల అసమర్థతను తెలియజేస్తుందని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు చలో విజయవాడ సమ్మెతో పాటు అనేక ఆందోళన కార్యక్రమాలు చేపడతారని తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తె ర్లాం కూనాయ వలస ఆమిటి పణుకు వలస నెమలం ఆటో స్టాండ్ కార్మికులు చింత మహేష్ పిల్ల తిరుపతి అమరపుఅప్పలనాయుడు గొంగాడ లక్ష్మీ నాయుడు కొనారి కృష్ణ తదితరులు భారీ ర్యాలీ నిర్వహించే సంబంధిత అధికారులకు తమ వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పి .శంకర రావు మండల నాయకులు సింగిరెడ్డి గోపాలం ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రయత్నంలోనే 3 ఉద్యోగాలకి ఎంపిక

### – జిల్లా ఫస్ట్ వచ్చిన కొట్యాడ యువకుడికి ప్రశంసల వర్షం



లక్క వరపు కోట ఆగష్టు ) మండలం లోని కొట్యాడ గ్రామానికి చెందిన కిల్లం పల్లి శ్రీకాంత్ ఈ ఏడాది విద్యా శాఖ నిర్వహించిన డి ఎస్ సి పరీక్ష ల్లో మొదటి సారి పాల్గొని మొదటి ప్రయత్నం లోనే అత్యధిక మార్కులు సాధించి ఓకే సారి మూడు ఉద్యోగాలకు ఎంపిక కావడంతో శ్రీ కాంత్ తల్లి దండ్రులు గ్రామస్తులు అతనికి విద్య నేర్పిన కొట్యాడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు ఎంఏబిఈడి చదివిన శ్రీకాంత్ పోటీ పరీక్షలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో 87.32 మార్కులుతో జిల్లా ప్రథమ స్థానం పీజీటీ సోషల్ విభాగంలో 75.5 మార్కులతో రాష్ట్రంలో అదేవిధంగా జోనల్ స్థాయిలో 3వ స్థానం టీజీటీ సోషల్ విభాగంలో 78.29 మార్కులుతో జోనల్ స్థాయిలో 16 వ స్థానం సాధించడం జరిగింది. నా పేరు కిల్లంపల్లి శ్రీకాంత్, కొట్యాడ గ్రామం, లక్కవరపు కోట మండలం,10వ తరగతి వరకు జడ్పీ హైస్కూల్ కొట్యాడ నందు చదవడం జరిగింది. ఇంటర్ ఏపిఆర్‌జేసి డిగ్రీ ఆంధ్ర యూనివర్సిటీ, పీజీ ఎకనామిక్స్ – హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నందు అభ్యసించడం జరిగింది.అని తన తండ్రి కిల్లంపల్లి సన్యాసి రావు కార్పెంటర్ – వుడ్ వర్క్), చేస్తూ తనను అమ్మ మంగ ఇద్దరు తమ్ముళ్ళను కష్ట పడి పోసిస్తూ నన్ను ఉన్నత చదువులు చదివించారు అని 2020 వ సంవత్సరంలో నాకు వివాహం జరిగింది. నా భార్య పేరు శ్రీదేవి (గృహిణి), నాకు ఇద్దరు కుమారులు.అని నేను ఎప్పటికి అయినా ప్రభుత్వ ఉద్యోగం సాదించాలి అనే పట్టు దలతో చదివాను అని నా కష్టం కీ ఫలితం వచ్చి నా కల ఇప్పటికి నెరవేరింది అని నాకు విద్యా బుద్దులు చెప్పిన గురువులకు తనను ప్రోత్సాహించిన తల్లి దండ్రులకు స్నేహితులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకుంటు న్నట్లు శ్రీ కాంత్ తెలిపారు చేయూత సంస్థ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాసరావు శ్రీకాంత్ కీ చేయూత సంస్థ తరుపున అభినందనలు తెలియజేసారు

# సైబర్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

– రిజర్వ్ బ్యాంకు సీజీఎం సుబ్బయ్య




**విజయనగరం, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో బ్యాంకింగ్ సేవలు, సైబర్ మోసాలపై అవగాహన, ఫైనాన్షియల్స్ ఇంక్లూజన్ సదస్సు మండలంలో ద్వారపూడి గ్రామంలో ఆదివారం స్థానిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజర్వు బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ సింగల సుబ్బయ్య హాజరై అందరూ కేంద్ర ప్రభుత్వం అందచేస్తున్న అనేక పథకాలను, వివిధ సామాజిక భద్రత పథకాలను ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా వినియోగించుకోవాలని, సైబర్ మోసాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు జనరల్ మేనేజర్ షాలిని, రిజర్వు బ్యాంక్ డీజీఎం కళ్యాణ చక్రవర్తి, యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ జితేంద్ర శర్మ, ద్వారపూడి గ్రామ సర్పంచ్ అదిలక్ష్మి, ఎంపీటీసీ మృణాళిని, గ్రామ పెద్దలు శ్రీనివాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట రమణమూర్తి, యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ మేనేజర్లు రాజా, శ్రీనివాస్ మరియు స్థానిక బ్యాంకు మేనేజర్లు, ఖాతాదారులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు.

# ఆనందోబ్రహ్మ కళా ప్రదర్శనలకు అవార్డులు



**బొబ్బిలి, ఆగస్టు 24: మేజర్ న్యూస్ :** విశాఖపట్నం రైటర్స్ అకాడమీ నిర్వహించిన ఉత్తరాంధ్ర స్థాయి కామెడీ స్కిట్స్ పోటీలలో బొబ్బిలికి చెందిన ఆనందోబ్రహ్మ అకాడమీ హాస్య ప్రదర్శనలు నాలుగవ స్థానం కైవసం చేసుకున్నాయి. ఆదివారం విశాఖ ఉడా చిల్డ్రన్స్ క్లబ్‌లో నిర్వహించిన పోటీలలో 38 కామెడీ సంస్థలు పోటీల్లో పాల్గొన్నాయి. అందులో ఆనందోబ్రహ్మ సభ్యులు ప్రదర్శించిన "అడ్రస్ బతాయియే, "అల్లుడా మజాకా"లకు రైడర్స్ అకాడమీ చైర్మన్ ఎం రమణమూర్తి చేతుల మీదుగా 5000 రూపాయలు నగదు బహుమతితో పాటు, మెమొంటోలు ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు అకాడమీ అధ్యక్షులు ఎం.విజయ మోహన్ రావు తెలిపారు.

ఈ సందర్భంగా కళాకారులు తాడుతూరు వెంకట రమణ, ఏం.భవాని, ఏం.నళిని కుమారి, బి. తన్మయి చరిత, బి.పునీత్, కే.చైత్ర, కె.సరస్వతి , విజయ మోహన విహారిలను బొబ్బిలి నియోజకవర్గం శాసనసభ్యులు ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతురామ్మూర్తి నాయుడు, కళాభారతి ప్రధాన కార్యదర్శి ఎన్.వేణుగోపాల రావు, యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్, రచనా సమాఖ్య, గాంధీ స్మారక నిధి సభ్యులు అభినందనలు తెలిపారు.

# 11వ డివిజన్‌కు చెందిన 40 కుటుంబాలు జనసేనలో చేరిక



**విజయనగరం టౌన్ ఆగస్టు 24 మేజర్ న్యూస్ :** విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ కాటవీధికి చెందిన 40 కుటుంబాలు ఆదివారం జనసేన పార్టీలో చేరాయి. స్థానిక నాయకులు లోపింటి వెంకట ప్రసాద్ నేతృత్వంలో వీరంతా జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జనసేన పార్టీలో చేరిన వీరికి ఆ పార్టీ నాయకులు అవనాపు విక్రమ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు &ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై తటస్థులు సైతం జనసేన పార్టీలో చేరుతున్నారని అన్నారు. జనసేన పార్టీ విజయనగరం నియోజకవర్గం లో రోజు రోజుకు బలోపేతం అవుతుందని, భవిష్యత్ లో తిరుగు లేని శక్తి గా ఎదుగుతోంది అన్నారు.

విజయనగరం బాలాజీ నగర్ లోని జనసేన నాయకులు అవనాపు విక్రమ్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సాలూరు జనసేన నాయకులు జరజాపు సూరిబాబు, విజయనగరం నియోజకవర్గం నాయకులు పత్తి గిల్లి వెంకటరావు, ఎర్నాగుల చక్రవర్తి, మండల లోకేష్, విజయ్ కుమార్, ఉమామహేశ్వరరావు, లోకనాథ్, హరి, షేక్ మారేష్, ఇజ్జడ సాయి, నరసింగరావు, నారాయణరావు, పోతన్న, ముని లక్ష్మణరావు, రాజు,వీర మహిళలు రాయన సత్యవతి, కెల్ల కవిత, జనసైనికులు పాల్గొన్నారు.

# ఎన్‌సిసి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ



**చీపురుపల్లి ఆగస్టు 24 మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులకు ఈనెల 24 నుండి సెప్టెంబర్ రెండు వరకు పది రోజుల పాటు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎన్‌సీసీ అధికారి మామిడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం పాఠశాల ప్రాంగణంలో స్కూల్ సెక్రెటరీ ఆర్.చిట్టిబాబు విద్యార్థులకు జెండా ఊపి శిక్షణ పర్యటనను ప్రారంభించారు. 4వ మెడికల్ ఎన్ సీ సి యూనిట్ ఆధ్వర్యంలో విశాఖపట్నం ఐఎన్ఎస్ విశ్వకర్మలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. శిక్షణ సమయంలో ప్రత్యేకించి క్యాడెట్స్ యూనిటీ, క్రమశిక్షణ, దేశభక్తి, వేగవంతమైన ఆలోచనలు, దేహదారుఢ్యం, సేవాభావం, ప్రకృతి విపత్తులలో స్పందించడం, రక్తదాన శిబిరాలపై అవగాహన కల్పించడం తదితర అంశాలను విద్యార్థులకు బోధించడం జరుగుతుందని తెలిపారు. చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల నుండి సుమారు 47 మంది విద్యార్థులు శిక్షణ తరగతులు పాల్గొంటున్నారని చెప్పారు.

### భూములు కోల్పోయిన రైతుల సమస్యలను

# సీఎం దృష్టి తీసుకువెళ్లిన బంగారు రాజు



**పూసపాటిరేగ, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** భోగాపురంలో శరవేగంగా జరుగుతున్న అంతర్జాతీయ విమానాశ్రయ అభివృద్ధి పనులతో పాటు విమానాశ్రయంలో భూములు కోల్పోయిన రైతులకు సంబంధించిన పరిహారంపై మార్కెట్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ బంగార్రాజు సీఎంను ప్రత్యేకంగా కలిసి చర్చించారు. పార్లమెంటరీ కమిటీ సమావేశం అమరావతి లోని నిర్వహించగా ఆ కమిటీలో సభ్యుడుగా ఉన్న బంగారు రాజు హాజరయ్యారు. అనంతరం ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడును ప్రత్యేకంగా కలిసి నిలిమర్ల నియోజక వర్గంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి పనులతో పాటు విమానాశ్రయం కు సంబంధించి భూ నిర్వాసితుల సమస్యలపై చర్చించారు. విమానాశ్రయం నిర్మాణంలో కొంతమంది రైతులకు భూములు కోల్పోయినప్పటికీ వారికి సంబంధించిన పరిహారం అందలేదని, ఈ విషయంలో రైతులకు న్యాయం చేయాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు బంగారురాజు విన్నవించారు. అదేవిధంగా నిర్వాసిత గ్రామాలలో మౌలిక సదుపాయాలపై కూడా బంగార్రాజు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనితో సీఎం సానుకూలంగా స్పందించినట్లు బంగార్రాజు స్పష్టం చేశారు.

# ఘనంగా విశ్వ బంధుత్వ దినోత్సవం



**బొబ్బిలి ఆగస్టు 24: మేజర్ న్యూస్ :** ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం యొక్క పూర్వ సంచాలిక రాజయోగిని దాది ప్రకాశమని 18వ పుణ్య స్మృతి దినంను స్థానిక బ్రహ్మకుమారీస్ సేవాకేంద్రం లో విశ్వ బంధుత్వ దినోత్సవం దినంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సర్వ మత సమ్మేళన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా బొబ్బిలి డిఎస్పీ శ్రీమతి భవ్య రెడ్డి , ముస్లిన్ రిప్రెసెంటేటివ్ శ్రీ ఇంతియాజ్, హోలీ స్పిరిట్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ జెస్సీ జోసఫ్, నగర షిర్డీ సాయి టెంపుల్ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈసేవాకేంద్ర ఇంచార్జి బికె రాజేశ్వరి అక్కయ్య విశ్వ బంధుత్వ దినోత్సవం యొక్క ఉద్దేశ్యాన్ని తెలియజేసారు. సర్వ ధర్మాలు సారం విశ్వ సౌభ్రాత్రత్వమేనని, మనమందరం కలసి స్వర్ణిమ నవభారత నిర్మాణానికి కృషి చేయాలని పేర్కొన్నారు. శ్రీ ఇంతియాజ్ మనిషిలో మార్పు వస్తే ప్రపంచంలో మార్పు వస్తుందని తెలిపారు. అనంతరం డిఎస్పీ భవ్యరెడ్డి మాట్లాడుతూ శాంతి కోసం అడవులకు వెళ్లే పని లేకుండా ధ్యానం, సాధన ద్వారా ఇన్నర్ పీస్, వైబ్రేషన్స్ పొందవచ్చని చెప్పారు.¬

ఈ కార్యక్రమం ద్వారా తాను పొందిన అనుభూతిని తెలియజేసారు. సిస్టర్ జెస్సీజోసఫ్ మాట్లాడుతూ మందరిని నడిపిస్తున్న అత్యున్నత శక్తి ఒక్క సుప్రీం పవర్ అని, అందరం ఐకమత్యం తో మెలగాలని చెప్పారు. దాది ప్రకాశమణి గారి పుణ్య తిది ని పురస్కరించుకొని బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న రక్తదాన కార్యక్రమం, సోమవారం బొబ్బిలిలో జరుగనుందని, ఇందులో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



**విజయనగరం టౌన్ ఆగస్టు 24 మేజర్ న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా స్థానిక 28 వ డివిజన్‌లో రాజీవ్ నగర్ కాలనీ లో గల తెలుగుదేశం పార్టీ అఫీసు నందు కీర్తిశేషులు సారిక వెంకటరమణ కుమారుడు 28వ డివిజన్ తెలుగు దేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ సారిక శ్రీకాంత్ ఆధ్వర్యం లో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ కార్యక్రమం జరిగినది. సుమారు వెయ్యి మందికి విగ్రహాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలందరికీ ఇష్టమైన పండుగ వినాయక చవితి అని ఈ వినాయక చవితిని పర్యావరణానికి హాని లేకుండా చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపి వినాయకుని ఆశీస్సులు అందరిమీద ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కెల్లా జానకి దేవి వార్డ్ ప్రెసిడెంట్ ఏలూరి సత్యనారాయణ మరియు 28వ డివిజన్ తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్ఇసిఎస్ కూటమి హామీలు అమలయ్యేనా



**చీపురుపల్లి, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** చీపురుపల్లి గ్రామీణ విద్యుత్ సరఫరా సహకార సంఘాన్ని పునరుద్ధరిస్తామంటూ ఎన్నికల ముందు టీడీపీ చేసిన హామీలు అమలయ్యేనా అంటూ జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటాన అప్పారావు ప్రశ్నించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్ఈసిఎస్‌ను పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేసి ఏపీఈపిడిసిఎల్ ను కొనసాగించడానికి కుట్ర జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గత పాలకులు ఆర్ఇసిఎస్‌లో అంతులేని అవినీతికి పాల్పడ్డారని, నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగాలు పొందారని వీటిపై విజిలెన్స్ అధికారులు కూడా చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్కపెడుతున్నారన్నారు. ఇదిలా ఉండగా చీపురుపల్లి పట్టణ పరిధిలో వాటర్ ప్లాంట్ లు, జీడిపప్పు ఫ్యాక్టరీలు, కర్రల మిల్లు వంటి పరిశ్రమల తో పాటు ఒక వ్యక్తికి 10 ఇల్లు ఉన్న బినామీ పేరుతో విద్యుత్ మీటర్లు అందజేసి సంబంధిత అధికారులు భారీ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతుల విద్యుత్ కష్టాలను కనీస సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని గంటానా ఆరోపించారు. ప్రతి రైతు వద్ద నుండి బిల్లుల రూపంలో షేరు ధనాన్ని వసూలు చేస్తూ రైతులు మీదే కేసులు పెడుతున్నారని తెలిపారు. కస్టమర్ చార్జీలు వసూలు చేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ లైన్ ల మీద పడిన చెట్లను రైతులతోనే తొలగించి కస్టమర్ చార్జీలను కాజేస్తున్నారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతుల వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ అందజేయక పోవడం వలన రైతులు ఎన్నో విధాలుగా నష్టపోతున్నారని పాలకులు, అధికారులు రైతుల కష్టాలపై దృష్టిసారించి విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

## కొండగుంపాం విద్యార్థినికి మెడికల్ ఫ్రీ సీటు

**– స్టేట్‌లో 2020వ ర్యాంక్ కైవసం చేసుకున్న సమీర**



**నెల్లిమర్ల, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల మండలంలోని కొండగుంపాం గ్రామానికి చెందిన పతివాడ సమీర ఎంబీబీఎస్ కన్వీనర్ కోటాలో సీటును సాధించింది. ఇటీవల ప్రకటించిన నీట్ లో స్టేట్ ర్యాంకు 2020 కైవసం చేసుకున్న సమీరకు గుంటూరులోని కాటూరి వైద్య కళాశాలలో సీటు లభించింది. ఆ గ్రామం నుంచి ఎంబీబీఎస్‌లో కన్వీనర్ కోటాలో సీటు సాధించడం విశేషం. సమీర తండ్రి పతివాడ త్రినాద్ ఇదే మండలంలోని కుదిపి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఆయన యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా కూడా ఉన్నారు. మెడికల్ సీటును సాధించిన సమీరను గ్రామ పెద్దలు, సహోపాధ్యాయులు అభినందించారు.

## జిల్లా తెదేపా అధ్యక్షుని రేసులో

# గండిరామినాయుడు



**పార్వతీపురం, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుని రేసులో పాలకొండ మండల తెదేపా కన్వీనర్ రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గండి రామినాయుడు ఉన్నట్లు తెలిపారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో బీసీలలో 50 శాతం మంది కాపు కులస్తులు ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో కాపులకు తగిన సముచిత స్థానం కల్పించాలని పార్టీ అధిష్టానానికి కోరినట్లు ఆయన చెప్పారు. ముఖ్యంగా పాలకొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే లేనందున జిల్లా పార్టీ అధ్యక్షుని పదవి పాలకొండ నియోజకవర్గానికి చెందిన తనకు ఇవ్వాలంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు యువ నాయకులు లోకేష్ బాబుకు దరఖాస్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అబ్దుల్ కలాం ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



**లక్క వరపు కోట ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** మండలంలోని రంగరాయపురం గ్రామ కేంద్రంగా నడప బడుతున్న అబ్దుల్ కాలం హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో ఎన్నో ఏళ్ళు గా అనేక మంది పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ రోగులకు ఆర్థిక ఆసరా అందిస్తూ నిస్వార్థ సేవ తో సేవా భావం తో ట్రస్ట్ అధ్యక్షులు ఈశ్వర రాఘవ ఆధ్వర్యంలో సేవా కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుంది ప్రతి నెల సేవా కార్యక్ర మాలలో భాగంగా ఆగష్టు నెలకు పలువురు పేద లకు నిత్యవసర సరుకులు రోగులకు ఆర్థిక సహాయం అందజేశారు ట్రస్ట్ ముఖ్య సభ్యులు దాత కోసూరి తాతరావు ఇతర దాతలు ఎప్పటి లానే అందించిన ఆర్థిక సహాయం తో ఈ సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని ఈశ్వర రాఘవ తెలిపారు ట్రస్ట్ ద్వారా ఎందరో పేదలకు ప్రతి నెల క్రమం తప్ప కుండా సహాయం చేయడం పట్ల పలువురు ట్రస్ట్ సభ్యులను అభినందిస్తున్నారు.

## గొర్రెపోతు పదేళ్ళ రాయుళ్లు అరెస్టు

**– సిఐ సతీష్ కుమార్**



**బొబ్బిలి, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** బొబ్బిలి పోలీస్ స్టేషన్ పరిధిలో గల పాత పెంట గ్రామ శివారులలో కొంతమంది వ్యక్తులు గొర్రె పోతు పొట్లాట పందెములు ఆడుచున్నారని నమ్మకమైన సమాచారంపై అరెస్టు చేశామని సిఐ కె.సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు గొర్రె పోతులు, సుమారు 2వేల నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అనంతరం పదిమందిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని చెప్పారు. గొర్రె పోతులు, కోడి పందాలు, పేకాటలో పాల్గొన్నవారిపై కేసులు నమోదు చేస్తామని సిఐ సతీష్ కుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్.రమేష్, వి.జ్ఞాన ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం సిండికేట్లపై చర్యలు తీసుకోవాలి : జనసేన



**చీపురుపల్లి ఆగస్టు 24 మేజర్ న్యూస్ :** మందుబాబుల ఆర్థికంగా పిండేస్తూ అధికధరలకు మద్యం విక్రయిస్తున్న మద్యం సిండికేట్లపై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ విసనగిరి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ సీఐ చక్రవర్తికి ఫిర్యాదును కార్యాలయంలో అందజేశారు. చీపురుపల్లి నియోజకవర్గం నాలుగు మండలాల మద్యం షాపుల యజమానులు ప్రభుత్వ నిబంధనలకి విరుద్ధంగా సిండికేట్ అయి రోజువారీ దోపిడీకి సిద్ధమయ్యారని ఫిర్యాదు లో పేర్కొన్నారు. రోజువారీ కూలీలు, రైతు కూలీలు సేవించే చీప్ లిక్కర్ విక్రయాలే లక్ష్యంగా చేసుకొని ఒక్కొక్క సీసాపై పది రూపాయలు అదనంగా పెంచి సొమ్ము చేసుకుంటున్నారని, గ్రామాల్లో బెల్ట్ దుకాణాలకు తరలించి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని ఫిర్యాదు లో ఆరోపించారు. ప్రతి గ్రామానికి బెల్ట్ షాపుల ద్వారా విక్రయించే అక్రమ దందాకు తెరలేపారని ఈ అక్రమ వ్యాపారానికి జనసేన పార్టీ అడ్డుకట్ట వేస్తుందని ఆయన హెచ్చరించారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సి.ఐ చక్రవర్తికి వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేశామన్నారు. అక్రమంగా మద్యం రేటు పెంచి అమ్ముతున్న షాపులపై విచారణ జరిపి లైసెన్సులు రద్దుచేసి సంబంధిత వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు, టిడిపి నాయకులు రౌతు షణ్ముఖ రావు, కూటమి నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## మట్టి వినాయక బొమ్మలను పంపిణీ

**– పాల్గొన్న బొబ్బిలి డిఎస్పీ భావ్యా రెడ్డి**



**బొబ్బిలి, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్షులు వారణాశి శ్రీహరి కార్యదర్శి కె.వి.శివకాంత్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ కార్యక్రమాన్ని అరిగంగయ్య మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణలో ఉదయం 11:00 లకు బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యరెడ్డి ప్రారంభించారు. అనంతరం డీఎస్పీ జి.భవ్యరెడ్డి, పువ్వుల శ్రీనివాసరావు సుంకరి సాయిరమేష్ చేతులు మీదుగా 1000 వినాయక ప్రతిమలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు వైస్ ప్రెసిడెంట్ కె.నాగరాజు ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ కె రామకృష్ణ, శ్రీధర్, కె.కుమారస్వామి, మరడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగి ఆత్మహత్య

**– అప్పుల బాధలు తాళలేక**



**రామభద్రపురం, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దుప్పల పూడి గ్రామానికి చెందిన సచివాలయ ఉద్యోగి శీర రాఘవ (26) అనే యువకుడు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ వెలమల ప్రసాదరావు కథనం ప్రకారం ఇతను గరుగుబిల్లి మండలంలో ఏఎవోగా పనిచేస్తున్నాడని తెలిపారు. అయితే గత కొన్నేళ్లుగా అప్పుల బాధ ఎక్కవ వ్వడంతో శనివారం మధ్యాహ్నం దుప్పలపూడి గ్రామంలో తన ఇంటిలో ఎవరూలేని సమయంలో గడ్డి మందు తాగాడు. వెంటనే బంధువులు ప్రథమ చికిత్సకు బాడంగి ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్కు తరలించగా ఆదివారంఉదయం చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఇతని తండ్రి శీర ఈశ్వరరావు ఫారెస్టుగా ప నిచేస్తున్నాడు. తల్లి అన్నపూర్ణ గృహిణి. తమ్ముడు రవి మండల రెవెన్యూ కార్యాలయంలో సర్వేయర్గా పనిచేస్తున్నాడు. పిన్న వయస్సులోనే ప్రభుత్వ ఉద్యోగం పొంది ఈ విధంగా ఆత్మహత్య చేసుకోవడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తండ్రి శీర ఈశ్వరరావు ఫిర్యాదు మేరకు ఎస్ఐ ప్రసాదరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మండలానికి 15 వేల స్మార్ట్ కార్డులు

**రామభద్రపురం, ఆగస్టు 24: మేజర్ న్యూస్ :** మండలంలో 15వేల స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు తహసిల్దార్ అజు రఫీజాన్ తెలిపారు. సోమవారం నుంచి సచివాలయం సిబ్బంది రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఈ కార్డులు పంపిణీ చేయనున్నామని తెలిపారు. వచ్చేనెల 20వ తేదీ వరకు ప్రతీ ఒక్కరికి ఈ కార్డులు అందిస్తామని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని రేషన్కార్డుదారులు వినియోగించుకోవాలని కోరారు.

## మట్టి గణపతులనే పూజించాలి



**రామభద్రపురం, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** మట్టి గణపతులనే పూజించాలని కారుణ్య ఫౌండేషన్ ఛైర్మన్ జేసి రాజు తెలిపారు. మండల పరిధిలోని నాయుడువలస గ్రామంలో ఆదివారం మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యం నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్తో కూడిన రంగ ల విగ్రహాలను వాడడం వలన నీరు కలుషితమై నీటిలో ఉన్న ప్రాణులు, పశువులు వాటిని తాగి రోగాల బారినపడతాయని హెచ్చరించారు. కావున ప్రతీ ఒక్కరూ ఈ వినాయక చవితికి మట్టి గణపతులతోనే పూజలు చేయాలని సూచించారు. అనంతరం 300 మట్టి గణపతులను విద్యార్థుల ద్వారా గ్రామస్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా అక్రమ కలప రవాణా

## – బిత్తరపోతున్న ఫారెస్టు అధికారులు – ప్రతి రోజు సాగుతున్న వ్యవహారమే



**పాలకొండ, మేజర్ న్యూస్ :** కలప రవాణా అక్రమార్కులు పుష్ప సినిమాను తలపిస్తున్నారు. సినిమాలో మాదిరిగానే అధికారులు కళ్లుకప్పి దర్జాగా అక్రమ రవాణా సాగిస్తున్నారు. నీలగిరి చెట్లు కలపను మీద ఉంచి కింద భాగంలో పర్నిచర్, ఇతర విలువైన కలపను రవాణా చేస్తున్నారు. ఇదే విషయమై ఫారెస్టు అధికారులకు విశ్వాసనీయ సమాచారం వచ్చినట్టు తెలుస్తోంది. శనివారం రాత్రి మాత్రం వీరఘట్టం రోడ్డులో కలప లారీలను పరిశీలించడానికి ఫారెస్టు అధికారులు రంగంలోకి దిగారు. అటవీశాధికారులకు, అక్రమ కలప రవాణా వ్యక్తులు మధ్య చిన్న పాటి సంభాషణ నడి రోడ్డు మీద సాగింది. మనల్ని ఎవడ్రా ఆపేదేంటూ.. ఫారెస్టు అధికారులను అక్రమ కలప రవాణా వ్యక్తులు నిలదీయడం శోచనీయం. ఈ వ్యవహారం కాస్తా.. తెర వెనుక తంతంగమని గుర్తించిన స్థానికులు విస్తుపోతున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఒడిషాలో పేపర్ మిల్లలకు నీలిగిరి కలప రవాణా సాగుతుంది. జనరల్ తనిఖీల్లో భాగంగా శనివారం రాత్రి పాలకొండ పట్టణంలో వీరఘట్టం రోడ్డులో ఫారెస్టు అధికారులు ప్రభాకరరావు, శ్రీనివాసరావులు లారీలను ఆపారు. ఫారెస్టు అధికారులకు, కలప రవాణాదారులకు ముందస్తు పరిచయాల్లో భాగంగా సరుకు ఎవరిదని సున్నితంగా అడిగారు.

వెంటనే డ్రైవర్లు ఫోన్ చేయడంతో ఒక వ్యక్తి వచ్చి.. నా లారీ అపుతున్నారు..? మీకు అంత దమ్ముందా.. అంటూ చిందులేశాడు..? నడిరోడ్డుమీదే ఫారెస్టు అధికారులపై రెచ్చిపోయారు. దీనిపై ఫారెస్టు అధికారులు ఎటువంటి సమాధానం ఇవ్వలేదు. ఇంతలోనే ఫారెస్టు అధికారులకు ఫోన్లు రావడంతో.. తెరవెనుక కథ అంతా నడి రోడ్డు మీదే సాగింది. మరో లారీ డ్రైవరు ఫారెస్టు అధికారులు మాట లెక్క చేయకుండా వెళ్లిపోయాడు. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులకు అక్కడకు చేరుకున్నారు. మీడియా ప్రతినిధులు గట్టిగా ప్రశ్నించటంతో ఒక్క లారీని ఫారెస్టు అధికారులు ఆపారు. పర్నచర్ స్టాక్ ఉంటుందని చెప్పుకొచ్చారు. లారీని డిఎఫ్‌వో అప్పగిస్తామని సెలవు ఇచ్చారు. వాస్తవంగా అయితే విడిచిపెట్టిన లారీల్లో కూడా స్టాక్ ఉందని ఫారెస్టు అధికారులకు ముందస్తు సమాచారముంది. ఒత్తిళ్లు కారణంగానే లారీలను విడిచిపెట్టినట్టు అర్థమవుతుంది. కనీసం పేపర్లు వంటివి కూడా క్షుణంగా పరిశీలన చేయలేదు. మీడియా ప్రతినిధులు కొన్ని పేపర్లు పరిశీలన చేయగా రవాణాకు సంబంధించిన అనుమతి పత్రాలు స్పష్టమైన అడ్రాసుల్లో లేవు. దీనిపై మీడియా ప్రతినిధులు ఫారెస్టు అధికారులు వద్ద ప్రస్థావించగా.. మేము అంతా చెక్ చేసి పంపిస్తున్నామని సెలవు ఇచ్చారు. మీడియా ప్రతినిధులు పట్టుపడటంతో ఒక లారీని అదుపులోకి తీసుకుని ఉన్నతాధికారులు సమక్షంలో అక్రమ కలపను గుర్తిస్తామని బదులిచ్చారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు, ఒడిషాకు సరిహద్దు ప్రాంతంలో పాలకొండ మీదుగా విశాఖ పట్టణం, విజయనగరం వంటి పట్టణాలకు కలప రవాణా రాత్రి పూట యధేచ్చగా సాగుతుంది. అక్రమ కలప రవాణాను నివారణ చేయాల్సిన అధికారులు కాసులు దండుకుంటున్నారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. రాత్రి 8 గంటల నుంచి అక్రమ కలప రవాణా యధేచ్చగా సాగుతుంది. నిలిగిరి చెట్లు పేరుతో మధ్యలో టేకు, ఇతత్రా విలువైన సంపదను తరలిస్తున్నారు. నిలిగిరితో పాటు, సేమ్ ఆదే తరహాలో ఉన్న పర్నిచర్ వర్కు అవసరమైన ఓ రకమైన కలప కూడా విపరీతంగా తరలిపోతుందని తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఫారెస్టు అధికారులు భారీ స్థాయిలో సొమ్ములు అందుతున్నట్లు సర్వత్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమం

## శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

## రావివలసలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం

## గుంట్రెడ్డి సురేష్, రాంబాబు, శ్రీనివాసరావు,హరేంద్ర,వెంకట నాయుడు

**గరుగుబిల్లి, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** హరిత హారం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రావి వలస గ్రామంలో శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టా రు.పర్యావరణం పరిరక్షణలో భాగంగా గ్రామంలో పచ్చదనం ఫరిడ విల్లేలా శ్రీరామ యువసేన సభ్యులు గ్రామం పరిధిలోని పలుచోట్ల మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గ్రామంలో పచ్చదనం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాల, బ్రహ్మంగారి మఠం, మంచి నీటి కోనేరు చుట్టూ,అదే విధంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయం ఆవరణలో పెద్ద ఎత్తున పలు రకాల మొక్కలు నాటడం జరిగిందని శ్రీరామ యువ సేన సభ్యులు తెలిపారు.అదే విధం గా గ్రామంలో శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని సభ్యులు గుంట్రెడ్డి సురేష్ కుమార్, గుంట్రెడ్డి రాంబాబు,చొక్కాపు శ్రీను వాసరావు,గుంట్రెడ్డి హరేంద్ర, గుంట్రెడ్డి సత్యనారాయణ మాస్టారు, మర్రాపు వెంకటనాయుడు, అప్పల నాయుడు, సతీష్ కుమార్, గోళ్ళ రాజేంద్ర, త్రినాథ, గంట ప్రసాద్, రుగడ సురేష్,గోపీకృష్ణ, రవీంద్ర, వెంకటరమణ,మర్రాపు శ్రీనువాస రావు తదితరులు తెలిపారు.



# సురవరం సుధాకర్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు



**పార్వతీపురం, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** కార్మిక ఉద్యమ నేత సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటనీ సిపిఐ పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి కోరంగి.మన్మధరావు అన్నారు.ఆదివారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ విఎస్ కుమార్, ఈవీ నాయుడు తో కలసి సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి 1942లో మహబూబ్ నగర్ జిల్లాలో ఈశ్వరమ్మ, వెంకటరామిరెడ్డిలకు జన్మించారన్నారు. వ్యవసాయదారుడుగా పాత్రికేయుడుగా, కార్మిక నాయకుడిగా ఎన్నో సేవలు అందించారన్నారు.నల్గొండ పార్లమెంట్ నుంచి రెండు సార్లు పార్లమెంట్ నుంచి గెలుపొందారన్నారు. సుధాకర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి మొదట్లో భాషా ప్రేయసిత రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు తెలిపిన సిపిఐ పార్టీ తర్వాత ప్రత్యేక ప్యాకేజీ తో తెలంగాణలోని వెనుక బాటుతనాన్ని రూపుమాపవచ్చని, ప్రత్యేక రాష్ట్రం తప్ప వేరే మార్గం లేదని గుర్తించి సిపిఐ వైఖరి పంచుకుందని ఏ నిర్ణయం మార్గంలో సురవరం సుధాకర్ రెడ్డి ప్రధాన పాత్ర పోషించారన్నారు. విద్యార్థి నాయకుడి నుంచి అంచెలంచలుగా జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగిన సురవరం సుధాకర్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటన్నారు.

సురవరం సుధాకర్ రెడ్డి సిపిఐకి జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ నుంచి నాయకత్వం వహించిన రెండవ నాయకుడని దాదాపు 25 సంవత్సరాలు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి కార్మికుల,కార్మిక నాయకుల మన్ననలు పొందారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మన్యం జిల్లా కార్యదర్శి బి.రవికుమార్, ఏఐవైఫ్ నాయకులు కె.గోపి, సింహాద్రి కిరణ్ కుమార్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పరీక్షల్లో రెండు కొలువులకు

# అర్హత సాధించిన శాంతిప్రియ

## డిఎస్సిలో ఎస్ సౌందర్యకు స్టేట్ రెండవ ర్యాంకు

## ఎస్‌జిటిలో కలిశెట్టి నారాయణ రావుకు 40వ ర్యాంకు

## ఎస్‌జిటిలో 92 మార్కులు సాధించిన ఏగిరెడ్డి శివప్రసాద్






**గరుగుబిల్లి, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ అర్హత పరీక్షా ఫలితాలలో మండల కేంద్రం బిసి కాలనీకి చెందిన పిన్నింటి శాంతి ప్రియ రెండు కొలువులకు అర్హత సాధించారు.ఇదే కాలనీకి చెందిన కలిశెట్టి నారాయణరావు(కార్తీక్) ఎస్‌జిటిలో 89.03 మార్కులతో జిల్లాలో 41 ర్యాంకు సాధించారు. రెండు కొలువులు సాధించిన శాంతిప్రియ స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం విభాగంలో 80.92 మార్కులతో ఉమ్మడి విజయనగరం జిల్లాలో 9వ ర్యాంకు సాధించారు.అదే విధంగా టిజీటి (జీవశాస్త్రం) జోన్‌లో 73.67 మార్కులతో 30వ ర్యాంకు సాధించడం జరిగింది.ఈసందర్భంగా ఉపా ధ్యాయ అర్హత పరీక్షలో ఒకేసారి రెండు కొలువులకు అర్హత సాధించిన పిన్నింటి శాంతిప్రియ మాట్లాడుతూ భర్త ప్రైవేటు ఉద్యోగి అని ఆయనే కుటుంబ బాధ్యతలు చూసుకోవడంతో తాను కష్టపడి చదవడం జరిగిందన్నారు. భర్త కలిశెట్టి గోవింద రావు, కుటుంబ సభ్యుల సహకారంతో అర్హత సాధించానని ఈసందర్భంగా శాంతి ప్రియ తెలిపారు.

ఎస్‌జిటిలో 89.03 మార్కులు సాధించిన కలిశెట్టి నారాయణరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆది నారాయణ, విజయమ్మలు తనను ఎంతో కష్టపడి చదివించారని పేర్కొన్నారు. ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని చదివిన తాను కుటుంబ సభ్యులు సహకారంతో అర్హత సాధిం చడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలంలోని సంతోషపురం పంచాయతీ పరిధిలోని పిట్టలమెట్ట గ్రామానికి చెందిన సిరికి సౌందర్య టీజీటీ విభాగంలో 84.17 మార్కు లతో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించడం జరిగింది. అదేవిధంగా ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఎస్‌ఏ సోషల్‌లో 85.36 మార్కులతో జిల్లా సెకండ్ ర్యాంకు సాధించింది.తల్లి దండ్రులు ప్రోత్సాహము మరియు భర్త సహకారంతో ఈర్యాంకును సాధించడం జరిగిందని సౌందర్య తెలిపారు. డిఎస్సిలో స్టేట్‌లో రెండవ ర్యాంకు సాధించిన సౌందర్య కు గ్రామానికి చెందిన పలువురు అభినందనలు తెలియజేశారు.అదే విధంగా చిలకాము గ్రామానికి చెంది న యేగిరెడ్డి శివప్రసాద్ ఎస్‌జిటిలో 92 మార్కులు సాధించి ఉమ్మడి విజయనగరం జిల్లాలో 11వ ర్యాంకు సాధించారు.ఈసందర్భంగా గ్రామానికి చెందిన పలువురు శివప్రసాద్ కు అభినందనలు తెలియజేశారు.

# నేడు ఏపీడబ్ల్యూజెఎఫ్ సమావేశం

**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 24 (మేజర్ న్యూస్) :** ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశం నియోజకవర్గ కేంద్రమైన కురుపాం ఎంపిడిఓ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు ఉమ్మడి జిల్లాల ఏపీడబ్ల్యూజేఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరుగనుంది. ఈ సమావేశం అనంతరం నియోజకవర్గస్థాయి అధ్యక్ష, కార్యదర్శులు కమిటీని కూడా ఎన్నుకోవడం జరుగుతుందనీ ఏపీడబ్ల్యూజేఎఫ్ సంఘం ప్రతినిధులు తెలిపారు.

కావున నియోజకవర్గంలో గల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరూ పాల్గొని ఈ సమావేశాన్ని, కమిటీ ఎన్నికను జయప్రదం చేయాలని కోరుతున్నామని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం భోజనం కూడా ఉంటుందని తెలిపారు.

# కొత్తూరు ఎగువ వీధి రామ మందిరంలో భజన కార్యక్రమం

**– పెద్దింటి శ్రీధర్ తదితరుల ఆధ్వర్యంలో భజన కార్యక్రమం – భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ**
**– భజన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు**



**గరుగుబిల్లి, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలోని ఎగువ వీధి రామ మందిరంలో భజన కార్యక్రమంను ఘనంగా నిర్వహిం చారు. ఈమేరకు ఎగువ వీధి రామ మందిరంలో నిర్వహించిన భజన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భజన గీతాలను ఆలపిం చారు.ఎగువ వీధి రామ మందిరంలో ప్రతి శనివారం భజన కార్యక్ర మంను నిర్వహించడం జరుగుతుందని ఎగువ వీధి రామమందిరం కమిటీ సభ్యులు పెద్దింటి శ్రీధర్ తదితరులు తెలిపారు. భజన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటు న్నారని పేర్కొ న్నారు.భజన కార్యక్ర మంలో పాల్గొ న్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేయడం జరుగు తోందని పెట్టింది శ్రీధర్ తది తరులు వెల్లడించారు.ఈకార్యక్రమంలో బొద్దాన శ్రీని వాసరావు, బొద్దాన కృష్ణ, కాగాన లక్ష్మణ, డికురి మినా యుడు, వై.సింహాచలం భజన గీతాలు ఆలపించారు.

## ఏజెన్సీ గిరిజన యువకునికి డీఎస్సీలో ఎస్జిటిలో రాష్ట్రంలో 26వ ర్యాంకు



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 24 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మిపురం మండలం, దుడ్డు ఖల్లు గ్రామానికి చెందిన కలప కృష్ణారావు, కుమారి దంపతుల మొదటి కుమారుడైన కలప బాబు రావు, ఇటీవలే విడుదల చేసిన ఏపీ డీఎస్సీ ఎస్జిటి ఫలితల్లో ఉమ్మడి విజయనగరం జిల్లాలో 90.49 మార్కులతో 26 వ స్థానంలో నిలిచి ఓపెన్ కేటగిరి లో ఉద్యోగం సాధించారు. ఇందుకుగాను బాబురావు తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు, యువత గ్రామస్థులు తమ గ్రామానికి వన్నె తెచ్చావని గర్వపడుతూ, చాలా చాలా సంతోషంతో అభినందనలు తెలిపారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన



**పార్వతీపురం, ఆగష్టు 24, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో నేడు రాష్ట్ర స్థాయిలో జరిగిన పార్టీ సమావేశంలో స్థానిక మాజీ శాసన సభ్యులు అలజంగి జోగారావు సూచనలతో పాల్గొన్న పార్వతీ పురం మన్యం జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులు, పార్వతీపురం నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు పార్టీ ప్రధాన కార్యదర్శులు పోల సత్యనారాయణ తప్పెట ప్రసాద్ సమావేశంలో పాల్గొని రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకోవడంతోపాటు పార్టీ బలోపేతంపై ప్రధానంగా చర్చించడం జరిగింది అని, వచ్చే 2029 సాధారణ ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకుగాను అందరూ కలిసి పనిచేయాలని ఈ సమావేశంలో పిలుపు ఇవ్వడం జరిగిందని వారు తెలియచేసారు.

# నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారు?

**వైసిపి రాష్ట్ర కార్యదర్శి యూత్ వింగ్, నిమ్మక గోపాల్**



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 24 (మేజర్ న్యూస్) :** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో 433హామీలు ఇచ్చి ముఖ్యంగా నిరుద్యోగ యువతకు నెలకు 3వేల రూపాయలు ఇస్తామని నమ్మబలికి అధికారం వచ్చిన తరువాత నిరుద్యోగ యువత ఊసే లేకుండ ఇచ్చిన హామీని పక్కన పెట్టారనీ వైఎస్ఆర్సిపి యూత్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి నిమ్మక గోపాల్ ఆరోపించారు. రాష్టంలో సుమారు గా 20లక్షల మంది నిరుద్యోగులు ఉంటే 2024-2025 వార్షిక బడ్జెట్ లో కనీసం ఒక్కరూపాయి కూడ కేటాయింపులు చేయకుండా అధికారం చేపట్టి 14 నెలలు గడుస్తున్న ఒక్క నెలకూడా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా రాష్టంలో దాదాపు 7200కోట్లు రూపాయలు నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం బకాయిలుపడ్డారని అన్నారు. తక్షణమే నిరుద్యోగులకు ఆదుకొని ఏదైతే సంవత్సరానికి 4లక్షలు 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారో వేంటనే అమలు చేయాలనీ గోపాల్ డిమాండ్ చేశారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

## డాక్టర్ మూడడ్ల రోహిత్ ఏంబిబిఎస్ జెనరల్ సర్జన్





పార్వతీపురం, ఆగష్టు 24, మేజర్ న్యూస్ : ఉచిత మెగా శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు డాక్టర్ మూడడ్ల రోహిత్ అన్నారు. ఆదివారం తమ క్లినిక్ వద్ద ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం వై ఎన్ పోలీ క్లినిక్ వారు ఆదివారం పార్వతీపురం పట్టణంలోని గూడ్స్ షెడ్ రోడ్ లో కృష్ణమూర్తి జ్ఞాపకార్థం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎక్స్ మున్సిపల్ వైస్ చైర్మన్ జయ బాబు ప్రారంభించిరి డాక్టర్ మోదల రోహిత్ మరియు సుధీష్ణాదేవి నిర్వహించిరి. వైద్య శిబిరంలో 6000 విలువ గల లివర్ ఫైబర్ స్కాన్ ఎల్ ఎఫ్ ఐ పరీక్షలను రక్త పరీక్షలను నిర్వహించి రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. డాక్టర్ సుధీష్ణ దేవి శ్రీ సమస్యలు మరియు సంతానం లేని సమస్యల గురించి పరీక్షలు నిర్వహించడం జరిగింది 300మంది రోగులకు తనికీ లు నిర్వహించడం జరిగింది.

## ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించండి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 24 (మేజర్ న్యూస్) :** కురుపాం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వం భూములు అన్యాక్రాంతానికి గురికాకుండా కాపాడాలని గిరిజనాభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్ కోరారు. గుమ్మలక్ష్మీపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఉన్న రెవిన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి స్థలాలు అన్యా క్రాంతమై వెంచర్లు వేసి వ్యాపారం చేస్తున్నారని అన్నారు. రావాడ రోడ్డు సమీపంలో టెఖరఖండి రెవిన్యూలో ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమణకు గురి చేశారని ఈ విషయం అధికారులకు తెలిసినా చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ భూములను అన్యక్రాంతం కాకుండా చూడాలని, లంకెల చెరువు కాలువను పూర్తిగా ఆక్రమించి మరుగుదొడ్లు నిర్మాణాలను చెప్పట్టారని వీటిపై రెవిన్యూ, ఇగిగేషన్ అధికారులు తక్షణమే స్పందించి వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే గిరిజన ప్రాంతంలో అనుమతులు లేని ప్రయివేట్ క్లినిక్ లపై దర్యాప్తు కమిటీ వచ్చి తూతూ మంత్రంగా దర్యాప్తు చేశారని, వాటిపై సమగ్రంగా ఉన్నత అధికారులే దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## కొత్తూరు రామమందిరంకు స్టీల్ రైలింగ్‌లు అందజేత



**గరుగుబిల్లి, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో ఎగువ వీధి రామ మందిరం అభివృద్ధికి దాతలు సహకారం అందిస్తు న్నారు. ఈమేరకు హైదరా బాద్ వాస్తవ్యులు ద్వారపు రెడ్డి పాపినాయుడు జ్ఞాపకార్థం బార్య ద్వారపురెడ్డి సీతారాముడమ్మ స్టీల్ రైలింగ్‌తో పాటు రామమందిరం ప్రధాన గేటుకు స్టీల్ సేఫ్టీ గేటును అందజేయడం జరిగిందని ఎగువ వీధి రామమందిరం కమిటీ సభ్యులు పెద్దింటి శ్రీధర్ తదితరులు తెలిపారు. దాత ద్వారపురెడ్డి సీతారాముడమ్మ అందజేసిన స్టీల్ రైలింగ్ తో పాటు సేఫ్టీ గేటు ఏర్పాటు పనులు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. దాత సహకారముతో దాదాపు 85 వేల రూపాయలు విలువగల స్టీల్ రైలింగ్, సేఫ్టీ గేటును రామ మందిరం కు ఏర్పాటు చేశామన్నారు.ఎగువ వీధి రామ మందిరమును దాతల సహకారంతో అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు.

# నరసన్నపేటలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ



**సారవకోట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా మట్టి గణపతి విగ్రహాలను ఆదివారం, నరసన్నపేట పట్టణంలో పలు వీధుల్లో ఉచితంగా ఇంటింటికి పంపిణీ చేశారు. సారవకోట మండలం అవలింగి గ్రామానికి చెందిన జె బి టి పాఠశాల వ్యవస్థాపకులు మోహన్ గాంధీ ఆధ్వర్యంలో ఈ మట్టి గణపతి విగ్రహాలను పలు వీధుల్లో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ గాంధీ, మాట్లాడుతూ నేటికీ 12 సంవత్సరాల నుండి ప్రతి ఏడాది సుమారు 1000 మట్టి గణపతి బొమ్మలను సారవకోట, జలుమూరు, నరసన్నపేట మండలాల్లో పలు గృహాల కు వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది జామి రామచంద్రరావు పలువురు, మహిళలు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## వైసీపీ పలాస పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి



**పలాస, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైసీపీ పలాస పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి కోరారు.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి 19 వ వార్డు సూది కొండ ప్రాంతంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైస్సార్ కాంగ్రెస్ పార్టీని గ్రామ,వార్డు స్థాయిలో బలోపేతం చేయడం కోసం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ అధ్యక్షులు మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆదేశాల మేరకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ,19వ వార్డులో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు కమిటీ మరియు యువజన కమిటీలను ఎన్నుకునేందుకు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు.గోపీ ఆధ్వర్యంలో సూదికొండలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ 19 వ వార్డు నాయకులతో సమావేశం నిర్వహించారు. వైఎస్సార్సీపీ వార్డు పార్టీ కమిటీ, వైఎస్సార్సీపీ యువజన కమిటీలను ఎన్నుకున్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతు,స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి ప్రజలకు అందుబాటులో ఉండే విదంగా వార్డు పార్టీ కమిటీ పనిచేస్తుందని శిష్టు గోపి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు బగాది.సింహాచలం,కల్లేపల్లి.కామేశ్వరరావు,సీపాన.లోకేష్, పిట్ట.భాస్కరరావు,దీర్ఘాసి.గురయ్య, బోనెల.కృష్ణారావు, కొంచాడ.సుధాకర్, కోనారి.ఆది,బొద్దురు.ఈశ్వరరావు, దుమ్ము.రాజు,లండ.దానేష్, పొన్నాన. చిన్నారావు, కృష్ణారావు, గణేష్, మల్లేష్, సురకాసుల. కృష్ణారావు, శ్రీకాంత్, రామ్మోహన్, వికాస్, పిట్టా. అనిల్,సీపాన.దివాకర్, భీమారావు, తారకేశ్, మల్లా దిలీప్,జోగి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ మహిళల పెన్షన్ తొలగింపు!

## పెన్షన్‌ను పునరుద్ధరించి ఆదుకోండని విజ్ఞప్తి

**కొత్తూరు, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం కడుము గ్రామానికి చెందిన చెవుడు, మూగ ఈసర్ల మూగి అనే 60 ఏండ్ల దళిత వృద్ధ మహిళ వికలాంగుల పెన్షన్ తొలగించడం తో తీవ్ర ఆందోళన చెందుతోంది.పుట్టుక తో మూగ, చెవిటి కావడం వల్ల మూగి అని పేరుతో పిలిచేవారు.మొదటినుండేకడు బీదవారు.భర్త నారాయణ వలస కూలీగా హైదరాబాద్ లో మృతి చెందాడు. వీరికి ఎటువంటి ఆసరా లేకపోవడం అక్కడే నారాయణ కు దహన సంస్కారాలు చేశారు. ఈసర్ల మూగి కి ఇద్దరు ఆడపిల్లలు. పెద్దకూతురుకు వివాహం చేశారు. చిన్న కూతురు ఎటు వెళ్ళిపోయిందో తెలియని పరిస్థితి. పెద్దకూతురు భర్త ఇద్దరు పిల్లలు తో విడిచి పెట్టడం తో మూగి తనవద్ద ఉంచి జీవనం సాగిస్తోంది. భర్త చనిపోయిన తర్వాత పూరి గుడిసె లో నివసించేది. అయితే ఆ గుడిసె కొన్ని రోజుల క్రిందట అగ్ని ప్రమాదం లో ఇల్లు కాలి పోవడం తో కన్నవారింటిలో పిల్లలు, కుమార్తె తో తలదాచుకొంటుంది. పెన్షన్ మీద ఆధార పడుతుండడం వల్ల పెన్షన్ తొలగింపు తో ఉన్న ఆధారం కోల్పోయింది. స్వర్గీయ వై యస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో నుండి ఆమెకు వికలాంగుల పెన్షన్ వస్తోంది. అధికారులు పరిశీలించితనకు పెన్షన్ పునరుద్ధరణ చేయాలని ఈసర్ల మూగి వేడుకొంటుంది.



# శత శాతం అక్షరాస్యత కావాలి

## - పధానోపాధ్యాయులు హేమరావు



**పలాస, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** శత శాతం అక్షరాస్యత కావాలని నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలగాన హేమరావు కోరారు.బడిఈడు పిల్లలు అందరూ పాఠశాలలోనే ఉండాలి అని ఆదివారం నాడు పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మిదేవిపేట గ్రామంలో పాఠశాలకు సరిగ్గా హాజరుకాని విద్యార్థుల ఇళ్లను సందర్శించారు.వారి తల్లిదండ్రులతో మాట్లాడి కారణాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలకు వచ్చే విధంగా తగిన కౌన్సిలింగ్ ఇచ్చారు.కొత్త జాతీయ విద్యా చట్టం -2020 ప్రకారం అందరూ చదవాలి,ఏ ఒక్కరూ పాఠశాల బయట ఉండకూడదని 2030 నాటికి శతశాతం అక్షరాస్యత సాధించే దిశగా కృషి చెయ్యాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తలగాన హేమరావు, సైన్స్ ఉపధ్యాయులు కొయ్యల శ్రీనివాసరావు,ఎస్ఎంసీ చైర్మన్ బమ్మిడి లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ ఫలితాల్లో ప్రతిభ సాధించారు




సారవకోట, ఆగస్టు 24 , మేజర్ న్యూస్: సారవకోట మండలం చిన్న గుజ్జువాడ గ్రామానికి చెందిన తొమ్పు డీఎస్సీ ఫలితాల్లో శ్రీకాకుళం జిల్లాలో 12వ ర్యాంకు సాధించారు 90.3% మార్కులు సాధించిన విద్యార్థినిగా నిలిచింది తల్లిదండ్రులు సూర్యనారాయణ ఆటో డ్రైవర్ తల్లి నాగేశ్వరి గారబంద ఒరిస్సా స్టేట్ లో అంగన్వాడీ కార్యకర్తగా పనిచేస్తున్నారు విద్యాభ్యాసం ఒకటి నుండి 5వ తరగతి వరకు అయోధ్య పురం టెక్కలి మండలంలో ఆరు నుండి పది వరకు సోషల్ వెల్ఫేర్ హాస్టల్ పెద్దపాడు లో ఇంటర్మీడియట్ తాడి పూరి విజయనగరం జిల్లాలో డైట్ ఓమరవెల్లిలో విద్యాభ్యాసం సాగించారు డైట్ లో 150 మార్కులకు గాను 144.5% సాధించి ఫస్ట్ ర్యాంక్ సాధించారు చదువు పట్ల కురిపెట్టి గురువులయ్యారు ఈ విద్యార్థిని పట్ల కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం అభివృద్ధికి దాతలు సహకారం అందించండి



**సారవకోట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం కోత పనస గ్రామం లో కొండపై వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి స్వయంభు ఆలయం నిర్మాణం అభివృద్ధి కోసం ధర్మదాతలు దాతలు ఈ క్రింది తెలిపిన ఫోన్ పే నెంబర్ కు గాని బ్యాంకు ఖాతా నెంబర్కు గాని లేదా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు గానీ సంప్రదించి విరాళాలు అందించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు వచ్చే ఏడాది 2026వ సంవత్సరం మార్చి నెలలో ఆలయం ప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగునని తెలియజేశారు ఫోన్ పే నెంబర్ 70 13 66 8980 లేదా బ్యాంకు ఖాతా నెంబరు 39 69 306677.

# జగన్నాథసాగర్ పంట కాలువ ప్రక్షాళన.

## మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు



**పలాస, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కాశీబుగ్గ లో గల జగన్నాథ సాగర్ పంట కాలువ లో గల పూడికలను ఆదివారం మున్సిపల్ కమిషనర్ నడిపిన రామారావు పారిశుధ్య సిబ్బంది తో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి చేనుకు నీరు,ప్రతి చేతికి పని అనే సంకల్పంతో పనిచేస్తున్న పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష స్ఫూర్తితో, జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలో గల జగన్నాథసాగర్ చెరువు ఆయకట్టు వ్యవసాయ భూములకు అవసరమయ్యే సాగునీటి దేశబట్టి కాలువలలో సక్రమ నీటి ప్రవాహానికి అనువుగా మునిసిపల్ పరిధిలో ఉన్న ఆయా కాలువలలో పేరుకుపోయిన వ్యర్థాలను,పిచ్చి మొక్కలను యుద్ధ ప్రాతిపదికన పురపాలక సంఘం శానిటేషన్ విభాగానికి చెందిన 30 మంది సిబ్బందితో తొలగించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కమీషనర్ రామారావు స్పష్టం చేశారు.

# బొట్టవాని పాలెంలో కృష్ణుని సంబరాలు



పరవాడ, ఆగస్టు 24, మేజర్‌న్యూస్: రావాడ పంచాయతీ శివారు బొట్టవానిపాలెం లో ఆదివారం కృష్ణుని సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంబరాల సందర్భంగా జనసేన పార్టీ నాయకులు పంచకర్ల ప్రసాద్ , టిడిపి నాయకులు గండి వంశీ , మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు లు కృష్ణుడు ను దర్శించి కొని పూజా కార్యక్రమం చేసి పూలమాల ను కృష్ణ భగవానుడు కి సమర్పించారు. పంచకర్ల ప్రసాద్ మరియు గండి వంశీ మాట్లాడుతూ శ్రీకృష్ణుడు అందరివాడు యాదవులకి ఈ కూటమి ప్రభుత్వం మంచి సంక్షేమం అందించేలా యాదవులందరికి పంచకర్ల రమేష్ బాబు మీకు తోడుగా ఉంటూ మీ అందరిని బాగా చూసుకునే బాధ్యత మేము తీసుకుంటామనిఅన్నారు. రాజకీయాల్లో యాదవులకు ప్రాముఖ్యత ఇచ్చే విధంగా మన శాసనసభ్యులు ఉండే విధంగా చూసుకుంటామని తెలిపారు .ఈ కార్యక్రమంలో వియ్యపు చిన్నా (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు) సారిపల్లి జోగినాయుడు (మాజీ ఎంపీటీసీ), కారుకొండ కొండదు (గ్రామ పెద్ద ), బొట్ట నూకరాజు (విశాఖ డైరీ సొసైటీ అధ్యక్షులు) నంబారు రమణ, శీర సన్యాసి రావు, కారుకొండ సన్యాసిరావు, సారిపల్లి అప్పారావు, మొల్లి నాగేశ్వరరావు, శీర నాగేష్,బొట్ట సోమునాయుడు, జోగ అప్పల నాయుడు మరియు గ్రామస్తులు యువత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేలకొరిగిన పోరాట వీరుడు



అనంతగిరి, ఆగస్టు 24, మేజర్‌న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లాహుకుంపేట మండలం తడిగిరి గ్రామంలో D.L.O (దండ కారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్) వ్యవస్థాపకుడు ఉద్యమ నేత చెండ.ఏలీయా లిమరణం పట్ల సంతాపం తెలుపుతూ వారి పార్థీవ దేహానికి పంచే కప్పి నివాళులుఅర్పించిన అనంతగిరి మండల ఉపాధ్యాయులు ఉద్యమ నేత చెండా ఏలీయా మాస్టర్ పార్థివ దేహాన్ని తడిగిరి నుండి హుకుంపేట మండల కేంద్రంలో ఉద్యమ నివాళులతో ఊరేగింపు చేసారు. విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో మన్యం అంతా!! అభివృద్ధికి అమడ దూరంలో ఉంటూ!! గిరిజనుల హక్కులు,చట్టాలు అమలు కోసం ఉపాధ్యాయ, ఉద్యోగ వృత్తిలో ఉంటూ గిరిజన ప్రాంతంలో గిరిజనుల వెనుక బాటు తనంపై అవగాహన కల్పించి!!OPGR నుండి D.L.O పార్టీ స్థాపించి గిరిజన చట్టాల అమలు కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం కల్పించిన గిరిజన చట్టాలు, హక్కుల పైనే ప్రభుత్వాల విధానాలు దాడి చేస్తున్నాయి.

# విశాఖ డైరీ అవినీతిపై విచారణ చేపట్టాలి

## ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రీ అప్పారావు డిమాండ్



మునగపాక, ఆగస్టు 25, మేజర్‌న్యూస్: విశాఖ డైరీ అవినీతిపై విచారణ చేపట్టి తక్షణమే దోషులను శిక్షించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రీ అప్పారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని చూచుకొండ, గనపర్తి, ఆనందపురం, కుమారపురం గ్రామాల పాడి రైతులతో ఆయన ఆదివారం సమావేశాలు నిర్వహించారు విశాఖ డైరీ అక్రమాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలలో పాడి రైతులకు కల్పతరువుగా ఉన్న విశాఖ డైరీ ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం చైర్మన్ అవినీతిమయం చేసి డైరీ ని, రైతులను నష్టాలు పాలు చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు అండగా ఉండే విశాఖ డైరీ ప్రస్తుత పాలకవర్గం అంతు అదుపులేని అవినీతికి పాల్పడుతూ లాభాలను దారి మళ్లించి సొంత ఆస్తుల పెంచుకుంటున్నారని విమర్శించారు . పాలు పోస్తున్న రైతులకు న్యాయమైన ధర ఇవ్వకుండా గతంలో ఇచ్చిన ధరను కూడా తగ్గించడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. కావున తగ్గించిన పాల ధర తక్షణమే పెంచాలని, డైరీ లాభాల నుండి మూడు బోనసులు ఇవ్వాలని, పెంచిన ఫీడ్ రేట్లు తగ్గించాలని డిమాండ్ చేశారు. రైతులకు కల్పతరువుగా ఉన్న విశాఖ డైరీ ని కాపాడుకునేందుకు రాబోయే విశాఖ డైరీ జనరల్ బాడీ సమావేశానికి రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ ఎస్ బ్రహ్మాజీ, పాడి రైతులు కాండ్రేగుల రమణ, చదరం వెంకట రమణ, పోలమర శెట్టి వెంకట అప్పారావు, కాండ్రేగుల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు తూర్పుకాపు పరిశీలకుల నియమాకం



అచ్చుతాపురం, ఆగస్టు 24, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లా తూర్పుకాపు సంక్షేమ సంఘం సమావేశం నేడు యలమంచిలి లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి జిల్లా తూర్పుకాపు సంఘం అధ్యక్షులు కరణం శ్రీహరి (లాయరు) పాల్గొన్నారు. ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు తూర్పుకాపు పరిశీలకులను నియమించారు. అడపా శేషగిరిరావు( పాయకరావుపేట), వెలంశెట్టి శ్రీనివాసరావు( పెందుర్తి ), అందే రమణ (యలమంచిలి), నక్కా శివ శంకర్ రావు( అనకాపల్లి), సిరిగిరిశెట్టి నానాజీ ( నర్సీపట్నం), ఇన్నం రమణ( మాడుగుల), పోలిన సూర్య జగ్గారావు( చోడవరం). ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల వెంకటరావు,పాలిపిని రాము, పతివాడ గణేష్ మరియు రావి రామసత్యం తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి చేరుకున్న స్మార్ట్ కార్డులు..



జలుమూరు, ఆగస్టు 24, మేజర్‌న్యూస్: జలుమూరు మండలమునకు 18,582 స్మార్ట్ కార్డులు ప్రభుత్వము సరఫరా చేసిందని పౌర సరఫరాల డిటి షరీఫ్ ఆదివారం పేర్కొన్నారు. స్మార్ట్ కార్డులను మండల పరిధిలోని డీలర్లకు ఆదివారం అందజేసినట్లు ఆయన వెల్లడించారు. మండలంలోని అన్ని చౌక డిపోల ద్వారా ఆయా డిపోల పరిధిలోని ప్రజలకు ఉచితముగా కార్డులను సోమవారం అందజేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా స్థానిక ఎమ్మార్వో జె. రామారావు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా డీస్సీలో

# సత్తా చాటిన నరాజి దేవిడ్



అనంతగిరి, ఆగస్టు 24, మేజర్‌న్యూస్: 2025 మెగా డీఎస్సీలో అల్లూరి సీతారామ రాజు జిల్లా అనంతగిరి మండలం నుంచి సత్తా చాటిన జాకరవలస గ్రామానికి చెందిన నరాజి అర్జున్ కుమారుడు నరాజి దేవిడ్ ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల విద్య, ప్రభుత్వ కళాశాలల్లో ఉన్నత విద్యాభ్యాసించి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయునిగా సెలెక్ట్ అయ్యారు.

1).స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ సబ్జెక్టులో ఎస్టీ కేటగిరి లో 2వ ప్లేస్

2).టీజీటీ ఇంగ్లీష్ సబ్జెక్టులో ఎస్టీ కేటగిరి లో 2వ ప్లేస్

3).టీజీటీ సోషల్ సబ్జెక్టులో ఎస్టీ కేటగిరి లో 3వ ప్లేస్. మూడు పోస్టులు కూడాను సెలెక్ట్ ఐనా దేవిడ్ ఉన్నత స్థాయి కి ఎదగాలని గ్రామ ప్రజలంతా హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేసారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 24, మేజర్‌న్యూస్: అనకాపల్లి మండలంలో గల లెవెన్ కె.వి శంకరం రూరల్ ఫీడర్లో ఆర్డిఎస్ఎస్ వర్క్ కారణంగా నేడు సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

శంకరం ఫీడర్లో గల భట్ల పూడి,రాయుడుపేట , గోలగం ,గోపాలపురం గ్రామాల పరిధిలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని కావున సిబ్బందికి వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుచున్నామని తెలిపారు. నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు మాత్రమే విద్యుత్ కోతలు విధిస్తూ రిపేర్లు నిర్వహిస్తున్నామని ఈ విషయంలో వినియోగదారులు తమకు సహకరించాలని అన్నారు.

# ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి

## - ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి కె నాగమణి డిమాండ్



**పలాస, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె నాగమణి డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక అక్షర కాలేజీలో ఆశ యూనియన్ పలాస, వజ్రపుకొత్తూరు మండల మహాసభలు సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగాయి.ఈ సభలకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.ఇరవై ఏళ్లుగా ఆశాలు గ్రౌండ్ లెవల్ లో వైద్యాన్ని ప్రజలకు అందిస్తూ అనేక సేవలు అందిస్తూ చాలీ చాలని వేతనాలతో వెట్టిచాకిరీ చేస్తున్నారని అన్నారు.ఆశాలకు సంబంధం లేని పనులు అప్పగించి చేయమనడం సమంజసం కాదని అన్నారు. గ్రాడ్యూటీ కూడా పెంచాలని అన్నారు.ఆశాలకు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆశాల సమస్యలు పరిష్కారం కోసం ఐక్యంగా భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి పాల్గొన్నారు.అనంతరం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.పలాస మండలం అధ్యక్షులు గా వై హేమలత కార్యదర్శి గా జి జ్యోతి, కమిటీ సభ్యులుగా సబితా పాత్రో,యం లావణ్య,రేవతి యస్ శ్రీలత,బి కృష్ణవేణి తో పాటు 15 మందితోను,వజ్రపుకొత్తూరు మండలం అధ్యక్షులుగా బి లక్ష్మి,కార్యదర్శిగా యస్ రమణమ్మ,కమిటీ సభ్యులు గా ధనలక్ష్మి,జి ధనలక్ష్మి,జి లక్ష్మి లతో పాటు 15 మందితో కమిటీ  ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ద్రౌపది,లక్ష్మి, సరస్వతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# వంశధార నదిలో మహిళ గల్లంతు

**- యస్ డి ఆర్ యఫ్ దళాలు ముమ్మరంగా గాలింపు**

**- లభ్యం కానీ గల్లంతైన మహిళ**



**కొత్తూరు, ఆగస్టు 24, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలం లివిరి గ్రామానికి చెందిన 36 ఏళ్ల కుమ్మరి లక్ష్మీ అనే మహిళ వంశధార నదిలో పడి గల్లంతైంది. వంశధార నది కి స్నానం కోసం వెళ్లి ప్రమాదవశాత్తు నదిలో జారీ పడిపోయింది. నదిలో పడిన వెంటనే లక్ష్మి ఆచూకి తెలియలేదు. ఈ సంఘటన అధికారులకు తెలియజేసిన వెంటనే తహసీల్దార్ శ్రీమన్నారాయణ, బత్తిలి యస్ ఐ అప్పారావు, కొత్తూరు అగ్నిమాపక అధికారి బుచ్చోడు ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకి లభ్యం కాలేదు. ఆదివారం యస్ డి ఆర్ యఫ్ దళాలు నదిలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకి లభ్యం కాలేదు. ఆదివారం సాయంత్రం వరకు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# సీసీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ శంకర్..



**నరసన్నపేట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని శ్రీరామ్ నగర్ వీధి రోడ్డు పనులను సర్పంచ్ బూరల్లి శంకర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసన్నపేట పట్టణంలో మౌలిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యతనిచ్చామని, సిసి రహదారుల నిర్మాణాలకు 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించడం జరిగిందని, శ్రీరామ్నగర్ రోడ్డుకు మూడు లక్షల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చంద్రభూషణ గుప్త, సింహాచలం, రామ్ జి, శ్రీరామ్నగర్ వాసులు పాల్గొన్నారు.

# "సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకే హలోగుడ్‌మార్నింగ్ "



**హిరమండలం, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** మేజర్ పంచాయతీలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు శుభలయ లో ఆదివారం పట్టణ టిడిపి అధ్యక్షుడు డా పోతురాజు శ్రీధర్ ఆధ్వర్యంలో "హలో గుడ్‌మార్నింగ్"కార్యక్రమం  నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన బృందంతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన సమస్యలను వారం రోజుల్లోనే పరిష్కరించే దిశలో ముందుకు పోతున్నామన్నారు. తరువాత తన బృందంతో కలిసి వీధుల్లోని చెత్తాచెదారం తీసి వీధులను శుభ్రపరిచి పరిసరాల శుభ్రత పైన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.జీ.ఆర్ యువసేన సభ్యుడు మరియు వారి బృందం పాల్గొన్నారు.

# కారును ఢీ కొట్టిన ట్రాక్టర్...



**నరసన్నపేట, ఆగస్టు 24, మేజర్ న్యూస్: నరసన్నపేట** జిసి హెూం వద్ద ఎదురుగా వస్తున్న కారును  ట్రాక్టర్ ఢీ కొట్టింది. దీంతో కారు ముందు భాగం నుజ్జు నుజ్జయింది. పోలాకి నుండి వస్తున్న కారులో ఇద్దరు ప్రయాణికులు ఉన్నారు. చిన్న చిన్న గాయాలు పాలయ్యారు. నరసన్నపేట వైపు నుండి పోలాకి వైపు వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్ అకస్మాత్తుగా కారును ఢీ కొట్టాడు. స్థానికుల సమాచారం మేరకు మద్యం సేవించి ట్రాక్టర్ నడపడం వల్లే ప్రమాదం సంభవించిందని, కారు డ్రైవర్ అప్రమత్తత వల్ల ప్రమాద తీవ్రత తగ్గిందని, లేకపోతే నిండు ప్రాణాలు బలయ్యవని స్థానికులు అన్నారు. జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# నోటీసులు ఉప సంహరించుకోండి.. ఆలయ నిర్మాణానికి సహకరించండి

## తహసీల్దార్‌కు మెట్టూరు బిట్ వన్ సర్పంచ్ శంకర్ విజ్ఞప్తి



**కొత్తూరు, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మెట్టూరు బిట్ వన్ నిర్వాసిత గ్రామంలో ఆలయ నిర్మాణం అక్రమమని గతం లో ఇచ్చిన నోటీస్ ఉపసంహా రించు కొని ఆలయ నిర్మాణానకి సహకరించాలనిమెట్టూరు బిట్ వన్ సర్పంచ్ అదపాక శంకరరావు, బర్రె గోవిందరావు తహసీల్దార్ కోప్పల బాలకృష్ణ కు వినతి పత్రం అందజేశారు.సర్పంచ్ తో సహా గ్రామస్తులు కొంతమంది తహసీల్దార్ కు కలసి పరిస్థితి వివ రించారు.ఇప్పటికే నిర్మాణం లో దేవాలయం పనులు నిలిచిపోయాయని, వాటిని తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ శంకర్రావు బర్రె గోవిందరావు,తిరుపతి రావులు తహసీల్దార్ ను కోరారు. గతంలో తొమ్మిది మందికి ఇచ్చిన నోటీసులు తిరిగి తీసుకొని పనులకు సహకరించాలని కోరారు. వంశధార ప్రాజక్ట్ నిర్మాణం లో భాగంగా ప్యాకేజి లు ఇండ్ల స్థలాలు  భూముల విషయం లో అక్రమాలకు పాల్పడి విజలెన్స్ , తదితర కేసులలో తిరుగు తున్న వ్యక్తి గుడి నిర్మాణం అక్రమమని పిర్యాదు లు చేయడం విడ్డురం గా ఉందని వారు పేర్కొన్నారు.గ్రామం లో వివాదాలు సృష్టిస్తున్న వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు తహసీల్దార్ బాలకృష్ణ ను కోరారు.

# డీఎస్సీ ఫలితాల్లో ప్రతిభ సాధన

**సారవకోట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం వాంద్రాయి గ్రామం జెజ్జ రజిని  డీఎస్సీ ఫలితాల్లో 90.1% మార్కులు తెచ్చి జిల్లాలో 16వ ర్యాంకు సాధించారు పట్టుదలతో చదువు పట్లగురిపెట్టి గురువులైనారు తల్లి రమణమ్మ తండ్రి రామరాజు వ్యవసాయ పనులు వృత్తి వివాహం అయిన పట్టుదలతో ఉపాధ్యాయులు అవ్వాలనే కోరిక నెరవేర్చినారు ఏ సాధన పట్ల గ్రామస్తులు చదువుకున్న తోటి విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ఎరువుల దుకాణాలలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు..



**నరసన్నపేట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని శ్రీనివాస ట్రేడర్స్, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, రైతే రాజు, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు ఆదివారం తనిఖీలు నిర్వహించారు.  రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని, అధిక ధరలకు ఎరువుల విక్రయించరాదని, అమ్మిన ఎరువులకు, పురుగు మందులకు  తప్పనిసరిగా రసీదులు అందించాలని సూచించారు. అమ్మకాలు, నిల్వల రికార్డులను పరిశీలించారు. ఎరువుల నిలువల గోడౌన్స్ ను తనిఖీ చేశారు.  ఈ తనిఖీలలో విజిలెన్స్ సిఐ  డివివి సతీష్ కుమార్, సిహెచ్ . ఎర్రనాయుడు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజిలెన్స్ అధికారులు, ఏడిఏ ఎల్.వి.మధు, ఏ.వో సూర్య కుమారి పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

**- ధరల పట్టిక తప్పనిసరిగా వేలాడదీయాలి**

**- వ్యవసాయాధికారిణి ఎల్. వై కాంతమ్మ**



**దేవరాపల్లి, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి మండలంలోని కాశీపురం వెంకట రోహిణి, దేవరాపల్లి లో మన గ్రోమోర్ లైసెన్సు ఎరువుల దుకాణాలు మండల వ్యవసాయాధికారి ఎల్ వై.కాంతమ్మ ఆదివారం ఆకస్మిక తనిఖీ చేసారు. ముఖ్యంగా ఎరువుల దుకాణ యజమానులు అందరూ రైతులకు తెలిసేలా షాప్ బైట ధరలు పట్టిక పెట్టాలని ఆదేశించారు. రైతులకు బిల్, రశీదు లు ఇవ్వాలని, ఏ రైతుకు ఎరువులు ఇస్తున్నారో బిల్ బుక్ లో ఆ రైతు సంతకాలు తీసుకోవాలి తెలిపారు. రైతుకు ఉన్నా విస్తీర్ణం బట్టి ఎరువులు ఇవ్వాలి అని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఖరీదుకు మాత్రమే విక్రయించాలని, నగదు బిల్లు ఇవ్వాలని అన్నారు. కాలం చెల్లిన పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా ఆ ఎరువులను రప్పించాలని అన్నారు. ఆమె వెంట వ్యవసాయ విస్తరణాధికారి ఎస్ కిరణ్ కుమార్ ఉన్నారు.

# కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం చేసిన హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ



**పరవాడ, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** మండలంలో గల కన్నూరు శివారు మామిడివానిపాలెం గ్రామంలో శీరంశెట్టి నరసింగరావు కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ అనారోగ్యంతో మంచాన పడ్డ విషయం తెలిసిందే. అయితే గత కొన్ని రోజులుగా వివిధ పత్రికల్లో వార్త ప్రచురించడం ద్వార అగనంపూడి గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వారు మామిడివానిపాలెం గ్రామానికి చేరుకొని బాధితుడికి నెల సరిపడా నిత్యవసర సరుకులు,మరియు కొంత నగదుని ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సహాయధికారి డాక్టర్ సీహెచ్ తాతాజీ మాట్లాడుతూ ఈ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ పెట్టిన దగ్గర నుంచి ప్రతీ రెండో ఆదివారం ఏదోక సేవ కార్యమాలు చేపడుతూ ఉన్నామని ఈ ఆదివారం నరసింగరావు కి ఆర్థిక సహాయం చెయ్యలని మేమంతా ముందుకు వచ్చామని, అలాగే వారి పిల్లలకి చదువులకి ఉపయోగపడేలా కొంత నగదు కూడా ఇస్తున్నామని తెలిపారు.ఇంతే కాకుండా ఎవరైతే నిరుపేదలున్నారో ఎవరైతే పనులు చేసుకోలేక పేదరికంతో ఇబ్బంది పడుతు బాధ పడుతున్నారో వాళ్లకు ముందుగా ఉండి సహాయం చెయ్యడమే మా ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు డాక్టర్ సిహెచ్ తాతాజీ.వ్యవస్థాపకులు, గెద్దాడ రమేష్. రూకన రాము. ఉదయ్. ఈశ్వరావు. వర్మ. రామకృష్ణ. సూర్య. మడక నూక నాగ సత్తిబాబు.మామిడి నాగరాజ. మామిడి వెంకటేష్.మామిడి దుర్గ ప్రసాద్. మామిడి మహేష్. మడక రాంబాబు. మామిడి శివ. తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితమైన మట్టి గణపతినే పూజిద్దాం

**- జనసేన పార్టీ ఇంచార్జ్ రాంకీ**



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 24, మేజర్ న్యూస్:** స్థానిక రాజా థియేటర్ వద్ద గ్రీన్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 3,500 వినాయకుని మట్టి ప్రతిమలు భక్తులకు పసుపు - కుంకుమ తో సహా పంపిణి చేసారు .ఈ కార్యక్రమనికి జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బీమరశెట్టి రాంకీ ముఖ్య అతిధిగా విచ్చేసి భక్తులకు గణపతి ప్రతిమలు, వ్రత కథ పుస్తకం అందించి అందరు పర్యావరణానికి మేలు కలిగించే మట్టి వినాయకుడినే పూజలు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్న గ్రీన్ క్లబ్ సభ్యులకు ధన్యవాదములు తెలియచేసారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం విగ్రహాలు తయారు చేస్తున్న శిల్పిని, గ్రీన్ క్లబ్ సభ్యులను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ మండపాలకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు

### కశింకోట సీఐ అల్లుస్వామి నాయుడు

**కశింకోట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** వినాయక చవితి సందర్భంగా మండలంలో గల గ్రామాలలో వినాయక విగ్రహాలు పెట్టుటకు పోలీస్ పర్మిషన్ గురించి పోలీస్ స్టేషన్ కు రానవసరం లేదనీ ,ప్రభుత్వం ఇచ్చిన హెచ్టిటిపిఎస్://గణేష్ ఉత్సవ్. లింక్ ద్వారా లాగిన్ అయ్యి అందులో రిజిస్ట్రేషన్ చేసుకొచని కసింకోర్టు సి అల్లు స్వామి నాయుడు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రిజిస్ట్రేషన్ అయిన తర్వాత పోలీస్ స్టేషన్ కి ఆన్లైన్ అప్లికేషన్ ద్వారా పోలీస్ స్టేషన్లో అప్లికేషన్ అప్రూవల్ అయిన తర్వాత ఉత్సవ కమిటీ వారి యొక్క పూర్తి వివరణలతో ఒక క్యూఆర్ కోడ్ జనరేట్ చేయబడుతుందనీ చెప్పారు.

ఆఫ్ క్యూఆర్ కోడ్ సీట్ను మండపాల వద్ద పెట్టాలన్నారు.వినాయక మండపాలు పెట్టేటప్పుడు ట్రాఫిక్ అంతరాయం గాని, వీధి రోడ్లు పైన గాని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.విగ్రహం పెట్టేటప్పుడు కమిటీ సభ్యులు పూర్తి బాధ్యత వహించాలన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలాన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన యడల కమిటీ సభ్యులు పూర్తి బాధ్యత వహిస్తారనీ సిఐ స్వామి నాయుడు చెప్పారు.

# ప్రజా గిరిజన ఉద్యమ నేతకు ఘన నివాళులు



**అరకులోయ, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** ప్రజా గిరిజన ఉద్యమ నేత చెండా.ఏలియాకు గిరిజన ప్రజా ప్రతినిధులు,పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నిర్వాహకులు, ప్రభుత్వ గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులు,గిరిజనులు, గిరిజన పాత్రికేయులు, విద్యార్థులు,స్వచ్ఛంద సేవా సంస్థల గిరిజన ప్రతినిధులు ఆదివారం ఘన నివాళులు అర్పించారు.ఆదివాసీ ఉద్యమ కెరటం,ఓ పి జి ఆర్,డి ఎల్ ఓ వ్యవస్థాపకుడు,గిరిజన మేధావి చెండా.ఏలియా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మరణించారు. ఆరోగ్యం క్షీణించడంతో మెరుగైన వైద్యం కోసం విశాఖ మహా నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు. హుకుంపేట మండలం,తడిగిరి గ్రామంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు, ఆదివాసి ఉద్యమ నేత చెండా. ఏలియా పార్థివ దేహానికి వివిధ వర్గాల ప్రజలందరూ పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.అదేవిధంగా ప్రజా గిరిజన ఉద్యమ నేత భౌతిక కాయానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.చెండా.ఏలియాకు నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా.రవిబాబు,పాడేరు, అరకులోయ ఎమ్మెల్యేలు మత్స్యరాస.విశ్వేశ్వరరాజు, రేగం.మత్స్యలింగం, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర, అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఎం పార్టీ నాయకులు పాచిపెంట.అప్పలనరస, పొద్దు.బాలదేవ్,అనంతగిరి, పెదబయలు జెడ్పీటీసీలు దీసరి.గంగరాజు,కూడ.బొంజు బాబు,వైసీపీ నాయకులు బత్తిలి.రవిప్రసాద్,బూర్జబారికి. సుందరరావు,తెడబారికి. సురేష్ కుమార్,వంతల.గురు నాయుడు,అరకులోయ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్బి. వెంకటేశ్వరరావు, టిడిపి నాయకుడు శెట్టి.బాబురావు, ఎల్.మహాదేవ్, ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు కిండంగి.రామారావు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధికి నోచుకోని దక్షిణ కాశీ..శ్రీముఖలింగ దేవాలయం..



**జలుమూరు, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** అభివృద్ధికి నోచుకోని దక్షిణ కాశీ శ్రీముఖ లింగం... పెచ్చు రాలుతున్న రాలుతున్న ప్రాచీన శిలా వాస్తు సంపద తక్షణమే కాపాడండి. అంటూ ఆలయ వంశపారంపర్య ప్రధాన అర్చకులు ఆదివారం దేశ రాజధాని న్యూఢిల్లీలోని నేషనల్ మాన్యుమెంట్స్ అథారిటీ చైర్మన్ కేకే భాషా ని మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా రెండవ కామా వర్ణుడు నిర్మించిన ప్రఖ్యాతిగాంచిన అంతర్జాతీయ శిలాసంపద కలిగి ఉన్న దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖలింగం ఆలయ నిర్వహణపై నిర్లక్ష్యంతో శిల్ప సంపద శిథిలమై వెచ్చిలోడిపోతుంది.. పలు శాసనాలు కనుమరుగవుతున్నాయి.. ఖారవేలుడు మహారాజు రూపొందించిన హాతిగుంప శాసనములోని ఉప శాసనాలు ఇక్కడ ప్రకారాలపై లిఖించబడ్డాయి.. పది దశాబ్దాల నాటి పుణ్యక్షేత్రం వందల ఏళ్ల నాటి పురాతన శిలాశాసనాలు, శిల్పాలు, శిల్పాలపై చెక్కబడిన పాళీ భాషలు ,కనుమరుగుతో శిథిలా వస్తది చేరుకున్నప్పటికీ కేంద్ర పురావస్తు శాఖ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సూపరిండెంట్ అధికారి కనీసం పట్టించుకోవడం లేదు.. ఇప్పటికే పలుమార్లు సంప్రదించినప్పటికీ ఫలితం లేదు . కాబట్టి జాతీయ శిలా సంపద చైర్మన్ హెూదాలో మీరు తప్పకుండా ఈ అంతర్జాతీయ స్థాయి వాస్తు శిలా సంపదను పది తరాలు ఉండేటట్లు కాపాడండి.. అని కోరడం జరిగింది .ఈ సందర్భంగా కొద్ది రోజుల్లో తప్పకుండా కనుమరుగవుతున్న ప్రాచీన సంపదను కాపాడేందుకు ప్రత్యేక బడ్జెట్లో రూపొందించి శాశ్వతంగా ఉండేటట్లు చూస్తానని లిఖితపూర్వక హామీ ఇవ్వడం జరిగింది ..నా సమక్షంలో వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూపర్డెంట్ గారికి ఫోన్ చేసి క్షేత్రాన్ని తక్షణమే సందర్శించి శిలా సంపదను కాపాడాలని ఆదేశించారు.. అదేవిధంగా 20 ఏళ్లుగా పెండింగులో ఉన్న మ్యూజియం పనుల కొరకు కూడా చర్యలు తీసుకోమని చెప్పడం ఏడాది కాలంలో మ్యూజియం వరకు ప్రణాళిక రూపొందిస్తామని లికిత పూర్వక హామీ ఇవ్వటం జరిగిందని నాయుడు గారు రాజశేఖర్ తెలియజేశారు.

## వినాయక ఉత్సవాలకు ముహూర్తపురాట...

### వినాయక చవితి నిర్వహణలో పిల్లలే పెద్దలైన వేళ..



**నరసన్నపేట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** పిల్లలందరూ కలిసి అంగరంగ వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తూ, ముహూర్తపురాటతో ప్రారంభించేందుకు పిల్లలే పెద్దలై సాగిస్తున్న వినాయక ఉత్సవాలకు నరసన్నపేట పట్టణం వేదిక అయింది. నరసన్నపేట పట్టణంలోని కొత్త స్టేట్ బ్యాంకు వీధి పిల్లలందరూ కలిసి వినాయక ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం ముహూర్తపు రాట ను ఏర్పాటు చేశారు. వినాయక చవితి సందర్భంగా గణపయ్య తో పాటు సిద్ధి, బుద్ధి విగ్రహాలను ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నారు. వీధికి చెందిన విద్యార్థులు, పిల్లలు ఉత్సాహంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాలను పిల్లలు నిర్వహిస్తూ ఉండడం పట్ల పలువురు ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్ననాటి నుండి భక్తి భావంతో పిల్లలు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభప్రదం అని వీధి వాసులు అన్నారు.

## ఎమ్మార్పీ రేట్లకే విక్రయించాలి : విజిలెన్స్ సిఐ



**జలుమూరు, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** మండలంలోని చల్లవానిపేట, జలుమూరు శ్రీ లక్ష్మీ ట్రేడర్స్, కోరమండల్ ఫెర్టిలైజర్ ఎల్టిడి షాపులు పై అకస్మాత్తుగా ఆదివారం విజిలెన్స్ సిఐ డివివి సతీష్ కుమార్,అసిస్టెంట్ రిజిస్టర్ సిహెచ్ ఎర్రం నాయుడు ఏ డి ఏ ఎల్ వి మధు తనిఖీలు నిర్వహించారు. షాపులను విజిట్ చేసి,స్టాక్ వెరిఫికేషన్ ను చేసే రికార్డులను సంక్షిప్తంగా పరిశీలించారు. ఇటువంటి తప్పిదాలకు తమ ఇష్టారాజ్యముగా ధరలకు అమ్మితే తదుపరి కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ సీఐ పేర్కొన్నారు. ప్రతి ఒక్క రైతుకు ఒకటి రెండు బస్తాల కంటే ఎక్కువ ఇవ్వద్దని తెలిపారు. ఎరువులను ఎమ్మార్పీ రేట్లకే రైతులుకి అమ్మాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో కింజరాపు రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజిద్దాం...



**కోటబొమ్మాళి, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు మనమంతా మట్టి గణపతిని పూజిద్దామని స్థానిక గాంధీ అసుపత్రి వైద్యులు, డాక్టర్ రుచి హెల్త్ డ్రిక్స్ సంస్థ అధినేత డాక్టర్ హెచ్. సతీష్ ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో డాక్టర్ రుచి డ్రిక్స్ సంస్థ ఏజెంట్ ద్వారా ఉచితంగా 18వేలు మట్టి వినాయకులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. పీఓపి, సింథటిక్ రంగులు, ప్లాస్టిక్‌తో తయారుచేసిన వినాయక విగ్రహాలు వాడటం వల్ల అనారోగ్యకు, క్యాన్సర్ బాదిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అందుకే ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే వాడాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మేము ఉచితంగా పంపిణీచేసే వినాయక విగ్రహాల్లో పండ్ల విత్తనాలు మట్టిలో కలిపి తయారు చేశామని, వీటిని తక్కువ నీరు ఉన్న దగ్గర నిమజ్జనం చేస్తే పండ్ల మొక్కలు పుడతాయని ఆయన తెలిపారు.

## మట్టి గణపతిని పూజిద్దాం..

### కెమికల్ రసాయనాన్ని దూరం చేద్దాం....



**హిరమండలం, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యుడు మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు హిరమండలం లోని చిన్న కోరాడ జంక్షన్ వద్ద సుమారుగా 5000 వ్రత కల్ప పుస్తకాలు, 3000 మట్టి గణపతి విగ్రహాలు మండల ప్రత్యేక ఆహ్వానితులు తులుగు తిరుపతరావు మాస్టారు చేతులు మీదుగా అందజేశారు... దీనిని ప్రతి సంవత్సరం కొనసాగిస్తున్నట్లు నందిగాం సాయి కృష్ణ పట్నాయక్ తెలిపారు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దారపు డిల్లేశ్వరరావు , హిరమండలం పట్టణ అధ్యక్షుడు డా"పోతురాజు శ్రీధర్, ఎంపీటీసీ తట్ల శంకర్రావు, నాయకులు శ్రీకృష్ణ, సాహుకారి గోవింద, జి కామేశ్వరరావు, మండల టిడిపి కన్వీనర్ వి సాయికుమార్, మాజీ వార్డు సభ్యుడు వడ్డీ సింహాచలం, కట్ల మోహన్ రావు, ఎదవ కవితయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించిన ఎస్సై లక్ష్మణ రావు



**కశింకోట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** కశింకోట నూకాంబిక ఆటో యూనియన్ కార్మికులకు రోడ్డు భద్రతపై కశింకోట ఎస్సై లక్ష్మణరావు ఆదివారం అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని,రోడ్డుపై తిరిగాడే ఆటోలకు భీమ సౌకర్యం కలిగి ఉండాలన్నారు.లెక్కకు మించిన ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకొని నడపకూడదన్నారు.డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూకాంభిక ఆటో యూనియన్ ప్రతినిధులు బత్తిన వీరభద్రం, ఓమ్మి శ్రీనివాసరావు, మోసూరు చిన్న,నీలపాటి లోవరాజు,సంతోష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక దేవాలయంను బాల వినాయక యువజన సంఘానికి అప్పగింత..

### దేవాదాయ శాఖ నుండి రద్దు చేసిన జీవోను అందజేసిన ఈవో. సాంబశివరావు

**నర్సీపట్నం, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ఐదు రోడ్ల జంక్షన్‌లోని బాల వినాయక ఆలయాన్ని దేవదయ శాఖ పరిధి నుండి రద్దు చేసి బాల వినాయక యువజన సంఘానికి బాధ్యతలు అప్పగించినట్లు ఈవో సాంబశివరావు తెలిపారు. 2022లో గత ప్రభుత్వం సుప్రిమ్ కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా ఈ ఆలయాన్ని దేవదయ శాఖ పరిధిలోకి స్వాధీనం చేసుకుంది. ఈవో సాంబశివరావు మాట్లాడుతూ, “ ఐదు లక్షల లోపు ఆదాయం ఉన్న ఆలయాలను దేవదయ శాఖ పరిధి నుండి తప్పించాలని నిర్ణయం తీసుకుంది. ఆ ఉత్తర్వుల మేరకు నర్సీపట్నం బాలగణపతి ఆలయాన్ని ఈరోజు రద్దు చేస్తూ బాల వినాయక యువజన సంఘానికి బాధ్యతలు అప్పగించాం అని చెప్పారు. గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు నూతన ఆలయ కమిటీని కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ఆధ్వర్యంలో ఆలయ బాధ్యతలు అప్పచెప్పారు . స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ సభ్యులకు కండువాలు కప్పి శు భాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటీలో ధనమిరెడ్డి తాతాజీ (బుజ్జి) చైర్మన్‌గా, రుత్తల గోవిందు కార్యదర్శిగా, బొత్స నూకరాజు, ఫణి, లెక్కల చిన్న శివ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, “కొత్తగా నియమించిన ఆలయ కమిటీ రాబోయే వినాయక



నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి ఆలయానికి పూర్వ వైభవం తీసుకురావాలి” అన్నారు. కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు మాట్లాడుతూ, “గత వై సి పి ప్రభుత్వం అన్యాయంగా హక్షపూరితంగా ఆలయాన్ని దేవదయ శాఖ పరిధిలోకి చేర్చి అన్నప్రసాద కార్యక్రమాలు, పండుగలు అంతంత మాత్రంగానే జరిగేలా చేసింది అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి తీర్థాన్ని అంగరంగవైభవంగా నిర్వహించాం అని అన్నారు.